# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక


విలేకరులు కావలెను
జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న
జనం రిపోర్టర్
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 244, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ గురువారం -02 - జనవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## కొత్త సంవత్సరం సందర్భంగా చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ సంచలన వ్యాఖ్యలు



తైవాన్ ను ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్న చైనా

తైవాన్ ను చైనాలో కలుపుకోవడాన్ని ఎవరూ ఆపలేరన్న జిన్ పింగ్

మాతృభూమిని ఏకం చేయడాన్ని ఎవరూ అడ్డుకోలేరని వ్యాఖ్య

## 124 ఏళ్లలో అత్యంత వేడి సంవత్సరంగా 2024..!



న్యూఢిల్లీ, : : ప్రపంచవ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు ముగిశాయి. అన్ని దేశాల ప్రజలు 2024కు గుడ్‌బై చెప్పి 2025లో అడుగు పెట్టారు. ఈ సందర్భంగా వాతావరణ కేంద్రం 2024 సంవత్సరానికి సంబంధించి ఓ కీలక విష యం చెప్పింది. 1901 నుంచి గడిచిన 124 ఏళ్లలో 2024 అత్యంత వేడి సం వత్సరం గా నిలి చిందని వెల్లడించింది.

## మళ్లీ హద్దు మీరిన చైనా



భారత్ నుంచి ఆక్రమించిన అక్సాయ్ చిన్ ప్రాంతంతో కొత్త కౌంటీ ఏర్పాటు

సరిహద్దు చర్చల వేళ దుందుడుకు చర్య

## 13న ఆస్ట్రేలియా పర్యటనకు సిఎం రేవంత్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 13వ తేదీన ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్నారు. రాష్ట్రంలో క్రీడావిశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే ఆస్ట్రేలియాలోని క్వీన్‌ల్యాండ్ విశ్వవిద్యాలయాన్ని ఆయన పరిశీలించనున్నారు. సిఎంతో పాటు ప్రభుత్వ సలహాదారుడు జితేందర్ రెడ్డి, సిఎస్ శాంతికుమారి, ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ జయేశ్ రంజన్, స్పోర్ట్ ఎండి సోనీ బాల, స్పోర్ట్ చైర్మన్ శివసేనా రెడ్డి వెళ్లనున్నారు.

# నూతన సంవత్సరంలో ఏపీ సీఎం చంద్రబాబు తొలి సంతకం

తొలి సంతకంతో 1,600 మంది దరఖాస్తుదారులకు రూ. 24 కోట్ల మేర నిధులు విడుదల

దీంతో 7,523 మంది పేద వర్గాలకు లబ్ధి చేకూరింది

2025 నూతన సంవత్సరంలో ప్రభుత్వం ప్రజల కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని లక్ష్యం

ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లబ్ధి పొందిన వారి సంఖ్య 9,123

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరో మెరుగైన మార్గదర్శకత్వం చూపించారని కూటమి నేతలు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 2025 నూతన సంవత్సరం ఓ ప్రత్యేక శుభారంభంగా మారింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నూతన సంవత్సరంలో తన తొలి సంతకాన్ని ప్రజల ప్రయోజనానికి అంకితమిచ్చారు.

## 2025లో కేంద్ర కేబినెట్ తొలి సమావేశం... రైతుల కోసం కీలక నిర్ణయాలు!



2025 తొలి కేబినెట్ భేటీని ప్రధాని మోదీ రైతులకు అంకితం చేశారన్న కేంద్రమంత్రి

ఫసల్ బీమా యోజనకు కేటాయింపులను రూ.69 వేల కోట్లకు పెంచుతూ కేబినెట్ ఆమోదం

డీఏపీ ఎరువుల బస్తాను రూ.1,350కే రైతుకు అందించే పథకం పొడిగింపుకు ఆమోదం

## దావోస్ సదస్సుకు హాజరుకానున్న ఏపీ సీఎం చంద్రబాబు, నారా లోకేశ్



- దావోస్ లో జనవరి 20 నుంచి వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు
- ఈ నెల 19న దావోస్ బయల్దేరనున్న చంద్రబాబు బృందం
- 'షేపింగ్ ద ఇంటెలిజెంట్ ఏజ్' థీమ్ తో దావోస్ లో ఏపీ బృందం ప్రదర్శన

## ఫార్ములా-ఈ కేసులో పస లేదు... అదొక లొట్టపీసు కేసు: కేటీఆర్



అవినీతే లేనప్పుడు కేసు ఎక్కడిదన్న కేటీఆర్

ఏదో ఒక రకంగా తనను జైలుకు పంపాలని చూస్తున్నారని మండిపాటు

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చూపిస్తామని ధీమా

హైదరాబాద్ : ఫార్ములా ఈ-కార్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఈడీ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అవినీతే లేనప్పుడు కేసు ఎక్కడిదని ఆయన ప్రశ్నించారు.

## తెలంగాణ వాసులకు అలర్ట్.. 'స్థానికత' కష్టాలకు నలుగురు సభ్యులతో సర్కార్ కమిటీ..

- రాష్ట్ర విభజన పూర్తయి 10 ఏళ్లు అయ్యింది
- ఇంజినీరింగ్, ఫార్మసీ తదితర ప్రవేశాల్లో స్థానికతపై ప్రామాణికతను నిర్ధారించాల్సి వచ్చింది
- 15 శాతం కోటా కింద తెలంగాణతోపాటు ఏపీ విద్యార్థులు కూడా పోటీ పడేందుకు అవకాశం
- వైద్యవిద్య పీజీ పరీక్షలు జనవరి 9కి వాయిదా
- వీటన్నింటి దృష్ట్యా ఈ కమిటీ అధ్యయనం చేసి ప్రభుత్వానికి వారంలో నివేదిక

**లోకల్, నాన్ లోకల్‌ను నిర్ధారించేందుకు సర్కార్ నలుగురు సభ్యులతో కూడిన కమిటీ**



హైదరాబాద్ : 2025-26 విద్యా సంవత్సరానికి ఇంజినీరింగ్, ఇతర ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశానికి లోకల్, నాన్ లోకల్‌ను నిర్ధారించేందుకు సర్కార్ నలుగురు సభ్యులతో కూడిన కమిటీని నియమించింది. కమిటీ ఛైర్మన్‌గా ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్టారెడ్డి, కన్వీనర్‌గా రాష్ట్ర సాంకేతిక, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, సభ్యులుగా ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఈవీ నరసింహారెడ్డిని నియమించారు. రాష్ట్ర విభజన పూర్తయి 10 ఏళ్లు అయ్యింది. దీంతో ఇంజినీరింగ్, ఫార్మసీ తదితర ప్రవేశాల్లో స్థానికతపై ప్రామాణికతను నిర్ధారించాల్సి వచ్చింది.

## అన్నం పెట్టే రైతులను కాంగ్రెస్ అవమానిస్తోంది.. ధ్వజమెత్తిన హరీశ్‌రావు



హైదరాబాద్ : అన్నం పెట్టే రైతులను కాంగ్రెస్ అవమానిస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. సంగారెడ్డిలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాగునీరు సౌకర్యం లేని రైతులే పత్తి సాగు చేస్తారన్నారు. 50 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్న దళిత గిరిజన బీసీ రైతుల నోట్లో మట్టి కొట్టడమేనన్నారు. చెరుకు పసుపు పండ్లతోటకు పెట్టుబడి ఎక్కువని.. అలాంటప్పుడు ఆ రైతులకు ఒకటేసారి రైతు భరోసా ఇస్తానంటే ఎట్లా? అంటూ ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో లక్ష ఎకరాల్లో చెరుకు పంట పండుతుందని.. లక్ష ఎకరాల్లో పసుపు పంట పండుతుందని తెలిపారు. 10 లక్షల ఎకరాల్లో మామిడి తోటలు, మిగతా..2లో

# జీరో బేస్డ్ పాలిటిక్స్ దిశగా జగన్.. !

జీరో నుంచి ప్రస్థానం ప్రారం భించే పరిస్థితి వచ్చిందని చెప్పుకొన్నా ఆశ్చర్యం లేదు

మించిన స్థాయిలో నాయకులు జంప్ చేస్తుండడం మరో పెద్ద విషాదం

రాజకీయంగా.. వైసీపీ మరో కమ్యూనిస్టు పార్టీమాదిరిగానో.. కాంగ్రెస్ పార్టీగానో మిగిలిపోతుంది



అమరావతి : వైసీపీ ఇప్పుడు నడిరోడ్డుపైకి చేరింది. నాలుగు రోడ్ల జంక్షన్‌లో నిలబడింది. జీరో నుంచి ప్రస్థానం ప్రారం భించే పరిస్థితి వచ్చిందని చెప్పుకొన్నా ఆశ్చర్యం లేదు. పార్టీకి ఓటమి ఎదురు కావడం.. మిగతా..2లో

## చంద్రబాబు సర్కార్ కీలక నిర్ణయం.. మరిన్ని మద్యం షాపులకు గ్రీన్ సిగ్నల్



అమరావతి : గౌడ, శెట్టి బలిజ, ఈడిగ, గామల్ల, కలాలీ, శ్రీసాయన, శెగిడి, గౌండ్ల, బలిజ, యాత, సోంది వంటి కులాలకు 10 శాతం రిజర్వేషన్ కింద షాపులు కేటాయిస్తారు. షాపులను అక్కడ ఉన్న ఆయా కులాల సంఖ్య ఆధారంగా వారికి కేటాయిస్తారు. ఇందుకోసం ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. ఒక్కొక్కరు ఎన్ని షాపుల కోసం అయినా ఫీజు చెల్లించి ధరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఒక వ్యక్తికి ఒకటే షాపు కేటాయిస్తారు. ఈ షాపుల కాలపరిమితి 2026 సెప్టెంబర్ 30 వరకు ఉంటుంది. దీనిపై ఇప్పటికే కసరత్తు పూర్తి చేసిన అధికారులు ఆ వివరాలను సీఎం ముందు ఉంచారు. అన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి నోటిఫికేష్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మద్యం రిటైల్ షాపులకు ఇచ్చే మార్జిన్‌ను కూడా పెంచుతూ ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకు మద్యం షాపులకు 10.5 శాతం మార్జిన్ ఇస్తున్నారు. దీని వల్ల తాము నష్టపోతున్నామని, మిగతా..2లో

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
గురువారం - 02 - జనవరి - 2025

## కొత్త సంవత్సరం సందర్భంగా

## చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : నూతన సంవత్సర వేడుకల వేళ చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ చేసిన ప్రకటన ప్రపంచ వ్యాప్తంగా దుమారం రేపుతోంది. చైనా, తైవాన్ రెండూ వేర్వేరు కాదని ఆయన అన్నారు. తైవాన్ ను చైనాలో కలుపుకోవడాన్ని ఎవరూ ఆపలేరని చెప్పారు. తైవాన్ జలసంధికి ఇరువైపులా (చైనా, తైవాన్) ఉన్న చైనా ప్రజలంతా ఒకే కుటుంబమని జిన్ పింగ్ అన్నారు. మన రక్త సంబంధాలను ఎవరూ తెంచలేరని చెప్పారు. మన మాతృభూమిని ఏకం చేయడాన్ని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు. అందుకే తైవాన్ చుట్టూ వైమానిక, నౌకాదళ విన్యాసాలు చేపట్టామని స్పష్టం చేశారు. ఇప్పటికే చైనా, తైవాన్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. తైవాన్ ను బలప్రయోగం ద్వారా ఆక్రమించుకోవడానికి చైనా ప్రయత్నాలు చేస్తోంది. గత మే నెలలో లాయ్ చింగ్ తైవాన్ అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత... ఆ దేశ ప్రాదేశిక జలాల్లో చైనా ఇప్పటి వరకు మూడు సార్లు భారీ మిలిటరీ విన్యాసాలను చేపట్టింది. వాస్తవానికి చైనా, తైవాన్ రెండు దేశాలు పరస్పర విరుద్ధమైన జీవన విధానాలను కలిగి ఉంటాయి. చైనా కమ్యూనిస్టు దేశం కాగా... తైవాన్ ప్రజాస్వామ్య దేశం.

## 124 ఏళ్లలో అత్యంత వేడి సంవత్సరంగా 2024..!

2024లో నేలపై కనిష్ఠ ఉష్ణోగ్రతల సగటు సాధారణ సగటు కంటే 0.65 డిగ్రీ సెల్సియస్ ఎక్కువగా ఉందని పేర్కొంది. 1901 నుంచి 2020 వరకు నమోదైన దీర్ఘకాలిక సగటు కంటే ఇది చాలా ఎక్కువని భారత వాతావరణ కేంద్రం డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మొహపాత్ర తెలిపారు. అందుకే 2024 ఏడాది గత 124 ఏళ్లలో అత్యంత వేడి సంవత్సరంగా నిలిచిందని అన్నారు. దాంతో ఇప్పటివరకు అత్యంత వేడి సంవత్సరంగా నమోదై ఉన్న 2016 రెండో స్థానానికి వెళ్లిపోయిందని చెప్పారు. 2016లో నేలపై సాధారణ కనిష్ఠ సగటు ఉష్ణోగ్రత కంటే 0.54 సెల్సియస్ ఎక్కువగా నమోదైందని అన్నారు. వరల్డ్ వెదర్ అట్రిబ్యూషన్, క్లైమేట్ సెంట్రల్ అనే రెండు వాతావరణ శాస్త్రవేత్తల బృందాలు ప్రతి ఏడాది ఉష్ణోగ్రత రిపోర్టులు అందిస్తాయి. 2024లో మొత్తం 41 కిపైగా రోజులు ప్రమాదకరమైన వేడి కలిగిన రోజులుగా రికార్డయ్యాయని వాతావరణ శాస్త్రవేత్తలు తెలిపారు.

# మళ్లీ హద్దు మీరిన చైనా

న్యూఢిల్లీ, : ఒకవైపు భారత్‌తో సరిహద్దు చర్చలు కొనసాగిస్తూనే మరోవైపు తన అసలు స్వభావాన్ని చైనా చాటుకున్నది. అక్కడి జింజియాంగ్‌లో రెండు కొత్త కౌంటీలను ఏర్పాటు చేసింది. హియాన్ కౌంటీ, హెకాంగ్ కౌంటీ పేర్లతో ఈ కొత్త కౌంటీలను కలిపి జింజియాంగ్ యూగర్ అటానమస్ రీజియన్ ఏర్పాటు చేసింది. ఇందుకు చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ, రాష్ట్ర కౌన్సిల్ సైతం ఆమోదం తెలిపింది. హియాన్ కౌంటీకి హాంగ్లియూ, హెకాంగ్ కౌంటీకి జెయిదులా టౌన్‌షిప్‌లు పరిపాలనా కేంద్రాలుగా ఉంటాయని ప్రకటించింది. హియాన్ కౌంటీలో అక్సాయ్ చిన్‌ను భాగంగా పేర్కొన్నది. అక్సాయ్ చిన్ ప్రాంతాన్ని భారత్ నుంచి చైనా ఆక్రమించిన సంగతి తెలిసిందే. కాగా, చైనా చర్యపై భారత్ స్పందించాల్సి ఉంది. గత నెలలోనే సరిహద్దు వివాదాల పరిష్కారానికి చైనా, భారత్ మధ్య 23వ దశ చర్చలు జరిగాయి. భారత్ తరపున జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి బీజింగ్‌లో కలిసి చర్చించారు. సరిహద్దు చర్చలు కొనసాగుతుండగానే చైనా ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

## 2025లో కేంద్ర కేబినెట్ తొలి సమావేశం...

# రైతుల కోసం కీలక నిర్ణయాలు!

న్యూఢిల్లీ : కేంద్ర కేబినెట్ బుధవారం నాడు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. 2025లో తొలి కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ప్రధాని నరేంద్రమోదీ రైతులకు అంకితం చేశారని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. రైతుల సంక్షేమం గురించి ప్రధానంగా ఈ కేబినెట్ సమావేశంలో చర్చ జరిగిందన్నారు. పంటల బీమా పథకమైన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను మరింతగా మెరుగుపరచాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించిందని తెలిపారు. ఫసల్ బీమా యోజనకు కేటాయింపులను రూ.69,515 కోట్లకు పెంచుతూ కేబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడించారు. అలాగే 50 కిలోల డీఏపీ ఎరువుల బస్తాను రూ.1,350 చొప్పున రైతులకు అందించేందుకు రూ.3,850 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని పొడిగిస్తున్నట్లు కేంద్రమంత్రి వివరించారు. కేంద్ర కేబినెట్ నిర్ణయాలపై ప్రధాని నరేంద్రమోదీ హర్షం వ్యక్తం చేస్తూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. రైతుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉన్నామన్నారు. దేశానికి అన్నం పెట్టేందుకు శ్రమించే రైతన్నను చూసి గర్విస్తున్నామని పేర్కొన్నారు. 2025లో జరిగిన తొలి కేబినెట్ సమావేశాన్ని రైతుల శ్రేయస్సు కోసమే అంకితం చేశామని తెలిపారు. రైతుల విషయంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు.

# 13న ఆస్ట్రేలియా పర్యటనకు సిఎం రేవంత్

మొదటి పేజి తరువాయి

14వ తేదీ నుంచి ఆస్ట్రేలియాలో

సిఎం రేవంత్ రెడ్డి ఈనెల 13వ తేదీ రాత్రి ఆస్ట్రేలియా బయలుదేరి వెళతారు. 14, 15, 16, 17 నాలుగు రోజుల పాటు ఆస్ట్రేలియాలో సిఎం బృందం పర్యటించనుంది. అక్కడ క్వీన్‌ల్యాండ్ విశ్వవిద్యాలయాన్ని ఈ బృందం పరిశీలించనుంది. తిరిగి ఈనెల 18వ తేదీన సింగపూర్‌కు ముఖ్యమంత్రి బృందం అక్కడ షాపింగ్ మాల్‌ను, క్రీడా ప్రాంగణాల నిర్మాణాలను పరిశీలించనుంది. అదే విధంగా సింగపూర్‌లో జరుగనున్న పారిశ్రామికవేత్తల సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొంటారు. అనంతరం 19వ తేదీన సింగపూర్ నుంచి స్విట్జర్లాండ్‌లోని దావోస్ వెళ్లి అక్కడ 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు పర్యటించనుంది.

దావోస్‌లో సిఎం రేవంత్ పర్యటన

దావోస్‌లో 20 నుంచి 24వ తేదీ వరకు 5 రోజుల పాటు 'ప్రపంచ ఆర్థిక వేదిక' 55వ వార్షిక సదస్సు జరగుతుంది. సిఎంతో పాటు ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ఇతర ఉన్నతాధికారులు మూడు రోజులు ఈ సదస్సులో పాల్గొననున్నారు. 2024లో దావోస్ పర్యటన సందర్భంగా సుమారు రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం వేర్వేరు కంపెనీలతో ఒప్పందం చేసుకుంది. ప్రస్తుత పర్యటనలోనూ మరిన్ని పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందం కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసింది. ఈ సదస్సులో 50కి పైగా దేశాల నుంచి ప్రభుత్వ, పారిశ్రామిక ప్రతినిధులు పాల్గొంటారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశాలున్న రంగాలను చాటిచెప్పడం ద్వారా విదేశీ పెట్టుబడులు ఆకర్షించేందుకు దావోస్ సమావేశాల్లో 'తెలంగాణ పెవిలియన్' పేరుతో ప్రత్యేక పెట్టుబడుల సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు.

# దావోస్ సదస్సుకు హాజరుకానున్న ఏపీ సీఎం చంద్రబాబు, నారా లోకేశ్

అమరావతి : స్విట్జర్లాండ్ లోని దావోస్ లో ప్రతి ఏడాది ప్రపంచ ఆర్థిక వాణిజ్య సదస్సు నిర్వహిస్తుండడం తెలిసిందే. 2025లో జనవరి 20 నుంచి 24 వరకు దావోస్ సదస్సు జరగనుంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు ఏపీ సీఎం చంద్రబాబు హాజరవుతున్నారు. ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా ఈ సదస్సులో పాల్గొననున్నారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను అంతర్జాతీయ సంస్థలకు వివరించేందుకు దావోస్ వేదికను ఉపయోగించుకోవాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఇందుకోసం 'షేపింగ్ ద ఇంటెలిజెంట్ ఏజ్' థీమ్ తో ఏపీ బృందం దావోస్ లో ప్రదర్శన ఏర్పాటు చేయనుంది. దావోస్ పర్యటన కోసం చంద్రబాబు బృందం ఈ నెల 19న రాష్ట్రం నుంచి బయల్దేరనుంది. సీఎం వెంట పరిశ్రమలు, ఏపీ ఆర్థికాభివృద్ధి బోర్డు అధికారులు కూడా దావోస్ పర్యటనకు వెళ్లనున్నారు. ఈ సదస్సులో పాల్గొనే దిగ్గజ పారిశ్రామిక సంస్థలకు ఏపీలో అందుబాటులో ఉన్న వనరులు, పెట్టుబడులకు గల అవకాశాలను సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ వివరించనున్నారు. ఏపీలో టెక్నికల్ అడ్మినిస్ట్రేషన్, రెన్యూవబుల్ ఎనర్జీ తదితర అంశాలపై వివరించనున్నారు. రాష్ట్రంలో స్మార్ట్ సిటీలు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల గురించి అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులకు పరిచయం చేయనున్నారు.

## ఫార్ములా-ఈ కేసులో పస లేదు...

# అదొక లొట్టపీసు కేసు: కేటీఆర్

మొదటి పేజి తరువాయి

హైకోర్టు ఎలాంటి తీర్పును ఇస్తుందో చూద్దామని అన్నారు. ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ తప్పని కేటీఆర్ చెప్పారు. ఫార్ములా ఈ-కార్ కేసులో పస లేదని... అదొక లొట్టపీసు కేసు అని అన్నారు. హైకోర్టు న్యాయమూర్తి అడిగిన ప్రశ్నలకు ఏజీ దగ్గర సమాధానాలే లేవని ఎద్దేవా చేశారు. ఏదో ఒక రకంగా తనను జైలుకు పంపాలని ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. ఇది తనపై చేసిన ఆరో ప్రయత్నమని చెప్పారు. ఫార్ములా రేసు కావాలనేది తన నిర్ణయమని... రేసు వద్దనేది రేవంత్ నిర్ణయమని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవమైన ఏప్రిల్ 27న భారీ బహిరంగసభను నిర్వహిస్తామని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఏడాది తొలి ఆరు నెలల్లో పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. ఆ తర్వాత గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఉద్యోగస్తులు, పాన్ కార్డ్ ఉన్నవారికి రైతు భరోసా ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. రీజనల్ రింగ్ రోడ్డులో రూ. 12 వేల కోట్ల కుంభకోణం జరగబోతోందని చెప్పారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ పై సుప్రీంకోర్టుకు వెళ్లబోతున్నామని తెలిపారు. ఈ ఏడాది ఉపఎన్నికలు రావచ్చని జోస్యం చెప్పారు.

# నూతన సంవత్సరంలో ఏపీ సీఎం చంద్రబాబు తొలి సంతకం

మొదటి పేజి తరువాయి



ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నిధుల విడుదలకు సంబంధించిన ఫైలుపై సంతకం చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. పేద వర్గాలకు సాయం అందించడానికి తాను ఎప్పుడూ కట్టుబడి ఉంటానని మరోసారి తెలిపారు.

1600 మంది బాధితులకు రూ. 24 కోట్లు..!

ముఖ్యమంత్రి నూతన సంవత్సర తొలి సంతకంతో 1,600 మంది దరఖాస్తుదారులకు రూ. 24 కోట్ల మేర నిధులు విడుదల అయ్యాయి. గత ఏడాది డిసెంబర్ 31 వరకు ప్రభుత్వం రూ. 100 కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్ నిధులు విడుదల చేసింది. దీంతో 7,523 మంది పేద వర్గాలకు లబ్ది చేకూరింది. తాజాగా విడుదల చేసిన సీఎంఆర్ఎఫ్ నిధుల మొత్తం రూ. 124.16 కోట్లకు చేరింది. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లబ్ది పొందిన వారి సంఖ్య 9,123 గా నమోదైంది.

సీఎంఆర్ఎఫ్ ప్రాధాన్యత :-

సీఎంఆర్ఎఫ్ ద్వారా రాష్ట్రంలో ఆర్థికంగా బలహీనమైన కుటుంబాలకు పలు అవసరాలు నెరవేర్చడానికి సాయం అందిస్తున్నారు.

1. ఆరోగ్య చికిత్సల కోసం అత్యవసర ఆర్థిక సాయం.
2. పేద కుటుంబాలకు తక్షణ సహాయం.
3. ఇతర అత్యవసర అవసరాలకు నిధుల అందుబాటు.

ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలోనూ సీఎంఆర్ఎఫ్ ప్రాధాన్యతను సూచిస్తూ పేదవర్గాలకు మద్దతుగా నిలిచినట్టు ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది. ముఖ్యమంత్రి నూతన సంవత్సర తొలి సంతకంతో ప్రజలకు మరోసారి సంక్షేమ ప్రభుత్వం భావాన్ని పునరుద్ఘాటించారు. సీఎంఆర్ఎఫ్ కింద గత ఏడాది నుంచే పేదలకు తక్షణ పరిష్కారాలు అందించడంలో ప్రభుత్వం చురుకుగా పనిచేస్తోందనీ ముఖ్యమంత్రి కార్యాలయం వివరించింది. ప్రతీ దరఖాస్తును పరిశీలించి ప్రాధాన్యతా ప్రమాణాలతో వెంటనే నిధులు విడుదల చేయడం ముఖ్యమంత్రి కార్యాలయం పని తీరు అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. 2025 నూతన సంవత్సరంలో ప్రభుత్వం ప్రజల కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకుంది. సీఎంఆర్ఎఫ్, ఇతర అభివృద్ధి కార్యక్రమాల ద్వారా పేదవర్గాల జీవితాలను మెరుగుపర్చడమే ప్రభుత్వ ధ్యేయం అని,ఈ చర్యలతో రాష్ట్రంలో సంక్షేమానికి, సేవలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరో మెరుగైన మార్గదర్శకత్వం చూపించారని కూటమి నేతలు ప్రశంసిస్తూ ఉన్నారు.

# అన్నం పెట్టే రైతులను కాంగ్రెస్ అవమానిస్తోంది.. ధ్వజమెత్తిన హరీశ్‌రావు

మొదటి పేజి తరువాయి



ఆయిల్ పామ్ తోటలు, ఇతర పండ్ల తోటలు ఉన్నాయని.. 10లక్షలు ఎకరాల్లో దాదాపు కంది సాగు జరుగుతుందన్నారు. ఇలాంటి రైతులకు ఒకటేసారి రైతు భరోసా ఇస్తానంటే ఎలా? అంటూ నిలదీశారు.

కొండల్లో.. గుట్టల్లో ఉండేది గిరిజన రైతులే..

రాళ్లు రప్పలకు రైతు భరోసా ఇవ్వమంటున్నారని.. కొండల్లో, గుట్టల్లో ఉండేది గిరిజన రైతులు మాత్రమేనన్నారు. అంటే గిరిజన రైతులకు రైతు భరోసా ఎగ్గొట్టాలని ప్రభుత్వం చూస్తున్నదా? అని నిలదీశారు. అన్ని ఆలోచించిన కేసీఆర్ రైతుల ఆత్మగౌరవం కాపాడాలని ఉద్దేశంతో అందరికీ రైతుబంధు ఇచ్చి గౌరవించారన్నారు. అందరికీ అన్నం పెట్టే రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అవమానిస్తుందన్నారు. రైతు గౌరవాన్ని కేసీఆర్ పెంచితే.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అడుక్కునేలా చేస్తుందన్నారు. దరఖాస్తులు పెట్టి పైరవీకారుల చుట్టూ తిరిగేలా చేస్తుందన్నారు. అందరికీ అన్నం పెట్టే రైతులు అడుక్కునే వారిలా మార్చకండి అంటూ హితవు పలికారు. అందరు రైతులకు రైతు భరోసా ఇవ్వాలని సూచించారు. అకాల వర్షాల వల్ల పత్తి రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని.. పత్తి దిగుబడి తగ్గిందన్నారు. వర్షం ఆధారంగా పత్తిని సాగు చేస్తారని.. ఎక్కువ మంది దళిత గిరిజన బీసీ రైతులే ఉంటారన్నారు. వాళ్ల కడుపు కొట్టకండని.. సంవత్సరానికి ఒకేసారి పండిన పంటైనా సరే దానికి పెట్టుబడి ఎక్కువ ఉంటుందన్నారు.

హార్టికల్చర్ పంటలకు ఖర్చు ఎక్కువే..

చెరుకు, పత్తి, పసుపు, ఇతర హార్టికల్చర్ పంటలు సంవత్సరానికి ఒకసారి పండినా వాటిక అయ్యే ఖర్చు ఎక్కువగానే ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కోతలు.. తప్ప రైతులకు ఇచ్చిందేమీ లేదన్నారు. రుణమాఫీ సగం మందికే అయ్యిందని.. అన్ని పంటలకు బోనస్ అని చెప్పి.. కేవలం సన్నాలకు మాత్రమే బోనస్ ఇస్తామంటున్నారన్నారు. పంటల బోనస్ విషయంలో పది పంటలకు బోనస్ ఇస్తామని ఒక్క పంటకే బోనస్ అని అందులో సన్న రకాలకే బోనస్ ఇస్తామంటున్నారన్నారు. రైతుబంధు వానకాలం ఎగొట్టారని.. యాసంగి ఎగ్గొట్టే కుట్ర చేస్తున్నారన్నారు. పంటలకు బీమా అసెంబ్లీ స్పీచ్‌లో చెప్పారని.. వానాకాలంలో అడుగుతే ఏసంగిలో ఇస్తామన్నారన్నారు. యాసంగిలో అడుగుతే మల్ల వచ్చే సంవత్సరం చూస్తామని అంటున్నారన్నారు. రైతులకు వ్యవసాయ పనిముట్లు ఇస్తామని ఇవ్వలేదని.. పాడి రైతులకు ప్రోత్సాహమని చెప్పి.. అదీ ఇవ్వలేదన్నారు. 24 గంటల కరెంటు అన్నారని.. 16 గంటలకు నుంచి కరెంటు ఇవ్వడం లేదన్నారు.

ఇంకా రుణమాఫీ కాలే..

కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన ఒక్క హామీ అయినా నిలబెట్టుకున్నారా? అంటూ ప్రశ్నించారు. 2 లక్షల పైనున్న రుణాన్ని అప్పులు తెచ్చి మరి కడితే ఇప్పటి వరకు రుణమాఫీ కాలేదని తెలిపారు. సీఎం మాట నమ్మి 2 లక్షల పైనున్న రుణాలను అప్పు తెచ్చి కట్టిన రైతులకు ఇంకా రుణమాఫీ కాలేదన్నారు. ఆ రైతుల పైన మిత్తి భారం పడుతుందని.. వారికి ఏం సమాధానం చెబుతారన్నారు. వ్యవసాయ కూలీలకు 28వ తారీఖు నాడే రూ.12వేలు ఇస్తామని చెప్పి మాట తప్పారన్నారు. వ్యవసాయ కూలీలకు కోత పెట్టేందుకు వారి సంఖ్యను తగ్గించేందుకు కుట్ర జరుగుతున్నదన్నారు. రాష్ట్రం లో 54 లక్షల ఉపాధి హామీ కార్డులు ఉన్నాయని.. ఒక కోటి నాలుగు లక్షల మంది కూలీలు ఉన్నారన్నారు. ఉపాధి హామీలో పనికి వెళ్లే వారందరూ బతుకుతెరువు కోసం వెళ్లే వారేనని.. అందులో ఏరివేత ఎందుకు? అంటూ ప్రశ్నించారు. ఉపాధి హామీ పనికి వెళ్లే వారికి భూమి ఎంత ఉందో చూసి కొలిచి, వారికి ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పొద్దున 6 గంటలకు లేచి మట్టి పనికి వెళ్లే కూలీలకు పరీక్షలా?అంటూ ప్రశ్నించారు.

కూలీలకు కూడా రూ.12వేలు ఇవ్వాల్సిందే..

ఎలాంటి షరతులు లేకుండా ఉపాధి హామీ కార్డు ద్వారా పనిలోకి పోతున్న కోటి నాలుగు లక్షల మందికి సంవత్సరానికి రూ.12వేలు ఇవ్వాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. ఎకరంలోపు ఉన్న వారందరినీ వ్యవసాయ కూలీలుగా పరిగణించాలన్నారు. ఉపాధి హామీ కోసం మే నెలలో రూ.857 కోట్ల కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి వస్తే ఇప్పటివరకు రాష్ట్రంలో పనిచేసిన కూలీలకు అందించలేదన్నారు. ఆ డబ్బులను బడా కాంట్రాక్టర్లకు పర్సంటేజ్ తీసుకొని బిల్లులు చెల్లిస్తున్నారన్నారని.. ఉపాధి హామీ కూలీలకు మాత్రం డబ్బులు ఇవ్వడం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇచ్చిన మూడు నెలల్లో ఉపాధి హామీ కూలీలకు చెల్లించకపోతే మూడు నెలల తరువాత వడ్డీతో సహా చెల్లించాలని చట్టాలు చెబుతున్నాయన్నారు. ఏడు నెలలు గడిచినా.. ఇంకా ఉపాధి హామీ కూలీలకు డబ్బులు ఇవ్వలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలో డబ్బులు వేస్తే మళ్లిస్తున్నారన్నారు. ఇప్పటి నుంచి రైతులకే నేరుగా ఉపాధి హామీ డబ్బులు వేయాలని కేంద్రం నిర్ణయించిందని వివరించారు.

# తెలంగాణ వాసులకు అలర్ట్.. 'స్థానికత' కష్టాలకు నలుగురు సభ్యులతో సర్కార్ కమిటీ..

6వ తరగతి నుంచి ఇంటర్ వరకు నాలుగేళ్లు రాష్ట్రంలో చదివి ఉంటేనే స్థానికులవుతారు. 15 శాతం కోటా కింద తెలంగాణతోపాటు ఏపీ విద్యార్థులు కూడా పోటీ పడేందుకు అవకాశం ఉంటుంది. 371 (డి) అధికరణం సర్వత్రా సందేహాలు నెలకొన్నాయి. 15 శాతం కోటా కింద తెలంగాణలో గతంలో నివసించి ఉద్యోగ, వ్యాపారరీత్యా ఇతర రాష్ట్రాల్లో స్థిరపడిన పిల్లలు సైతం ఇప్పటివరకు సీట్లు దక్కాయి. ఇప్పుడు ఈ కోటా తొలగిస్తే వీరి పరిస్థితి ఏంటనే ప్రశ్న తలెత్తుతోంది. మరోవైపు ఎంబీబీఎస్ ప్రవేశాల్లోనూ గందరగోళం నెలకొంది. వీటన్నింటి దృష్ట్యా ఈ కమిటీ అధ్యయనం చేసి ప్రభుత్వానికి వారంలో నివేదిక అందజేయనుంది.

వైద్యవిద్య పీజీ పరీక్షలు జనవరి 9కి వాయిదా

తెలంగాణలో జనవరి 2వ తేదీ నుంచి జరగాల్సిన వైద్యవిద్య పీజీ వార్షిక పరీక్షలను కాళోజీ హెల్త్ యూనివర్సిటీ వాయిదా వేసింది. ఈ పరీక్షలు జనవరి 9 నుంచి 18వ తేదీ వరకు జరుగుతాయని రివైజ్డ్ టైం టేబుల్ విడుదల చేసింది.

విదేశాల్లో ఉద్యోగాలకు నైపుణ్య శిక్షణ.. కూటమి సర్కార్ కీలక ఒప్పందం

జర్మనీ, ఖతార్ దేశాల్లో బహుళ రంగాల్లో ఉద్యోగాల కల్పన కోసం యువతలో నైపుణ్యాలు పెంపొందించేందుకు 2కామ్స్‌తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఓవర్‌సీస్ మ్యాన్‌పవర్ కంపెనీలు ఇటీవల ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఇందులో భాగంగా జర్మనీలో నర్సులు, మెకట్రానిక్స్, ఎలక్ట్రీషియన్ ఉద్యోగాలు, దోహ (ఖతార్)లో హోమ్ కేర్ నర్సుల ఉద్యోగాలకు నైపుణ్య శిక్షణ అందిస్తారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది.ం

# జీరో బేస్డ్ పాలిటిక్స్ దిశగా జగన్.. !

మొదటి పేజి తరువాయి



ఒక ఎత్తయితే.. దానికి మించిన స్థాయిలో నాయకులు జంప్ చేస్తుండడం మరో పెద్ద విషాదం. బోయీలు పోతే.. పల్లకీని మోసేవారు ఎవరుంటారు? అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. ఒక్కరు కాదు.. వందలుగానే పోయారు. పోతున్నారు. ఈ పరిస్థితిని ఆపాలి. ఇదేసమయంలో పార్టీని పుంజుకునేలా చేయాలి. పార్టీ పరంగా అడుగులు బలంగా పడాలి. ఇది జరగకపో తే.. రాజకీయంగా.. వైసీపీ మరో కమ్యూనిస్టు పార్టీమాదిరిగానో.. కాంగ్రెస్ పార్టీగానో మిగిలిపోతుంది. ఈ నేప థ్యంలో వైసీపీకి తక్షణ అవసరం.. వ్యూహకర్త. ఎన్నికలకు ముందు తర్వాత.. పరిణామాలను గమనిస్తే.. వ్యూహకర్త ఉన్నప్పటికీ... ఆ పరిస్థితి వేరుగా సాగింది. ఎవరికి వారు మేనేజ్ చేయడం.. పార్టీప రంగా అతిగా ఊహించుకోవడం వంటివి.. వైసీపీకి మైనస్ అయ్యాయి. ఇప్పుడు కావాల్సింది.. అలాంటి వ్యక్తులు.. వ్యూహకర్తలు కాదు. పక్కాగా పార్టీని నడిపించేవారు కావాలి. జీరో బేస్డ్ పాలిటిక్స్ దిశగా జగన్ అడుగులు వేయాలనిభావిస్తున్నట్టు తాడేపల్లి వర్గాలు చెబుతున్నాయి. అంటే .. ఒకరకంగా 2012 నాటి పరిస్థితిని ఆయన ఊహించుకుంటున్నారు. ఆయన చుట్టూ ఇంత పెద్ద కోటరీ లేదు. ఉన్నది పట్టుమని పది నుంచి 50 లోపు నాయకులే. వీరితోనే ఆయన ప్రస్థానం ప్రారంభించారు. ఇప్పుడు కూడా ఇదే పంథాను జగన్ ఎంచుకుంటున్నారు. అయితే.. అప్పటికి ఇప్పటికీ తేడా ఉంది. అసలుపాలన చేయని జగన్ వైపు జనం చూశారు. కానీ.. ఇప్పు డు ఐదేళ్ల పాలన చవిచూశారు. కాబట్టి.. ఆ పాలనలోని లోపాలను సరిచేసుకునే దిశగా జగన్ అడుగులు వేస్తే.. పుంజుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. కానీ.. ఒక్క విషయం మాత్రం జగన్ గుర్తు పెట్టుకోవాలి. ఒక్కసారి అధికారం అంటూ దక్కితే.. దానిని ఎన్ని వ్యయ ప్రసాలకు ఓర్చుకునైనా.. నిలబెట్టుకునే మంత్రాంగం ఉండాలి. ఇది ప్రధానంగా రాజకీయాల్లో ఉన్న ఫార్ములా. ప్రధాని మోడీని చూస్తే.. ఇది ఖచ్చితంగా మనకు గోచరిస్తుంది. అలా చేయకపోతే.. జగన్ ఎప్పటికీ కోలుకోలేరనడంలో సందేహం లేదు.

## చంద్రబాబు సర్కార్ కీలక నిర్ణయం..

# మరిన్ని మద్యం షాపులకు గ్రీన్ సిగ్నల్

మొదటి పేజి తరువాయి

మార్జిన్ పెంచాలని యజమానులు కోరుతున్నారు. ఈ విషయంలో వాస్తవ పరిస్థితులను పరిశీలించిన ప్రభుత్వం మార్జిన్‌ను తెలంగాణలో ఇచ్చినట్లు ఇక్కడ కూడా 14 శాతం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుంది. మరోవైపు రూ. 99కి మద్యం అందుబాటులోకి తేవడం, 21 శాతం అమ్మకాలు వీటిపైనే సాగుతున్నాయని.. దీని వల్ల అనుకున్న స్థాయిలో ఆదాయం రావడం లేదని అధికారులు వివరించారు. రాష్ట్రంలో 72 శాతం అమ్మకాలు జరిగే 20 మద్యం బ్రాండ్ల రేట్లను తెలంగాణతో పోల్చినప్పుడు ఒక్క బ్రాండ్ తప్ప 19 బ్రాండ్ల మద్యం ఎపిలోనే తక్కువ రేటు ఉందని అధికారులు వివరించారు. ప్రతి సంవత్సరం మద్యం అమ్మకాలు పెరుగుతాయని.. అయితే తక్కువ రేట్లకే మద్యం అమ్మకం వల్ల ప్రభుత్వానికి ఆశించిన స్థాయి ఆదాయం లభించడం లేదని అధికారులు తెలిపారు. అయినా సరే తక్కువ రేటుకే మద్యం అన్ని చోట్లా అందుబాటులో ఉండేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్రంలో బెల్ట్ షాపుల విషయంలో కఠినంగా ఉండాలని సీఎం సూచించారు. మద్యం తయారీ, సరఫరా, సేల్స్‌ను టెక్నాలజీ సాయంతో పర్యవేక్షించి.. నిబంధనల ఉల్లంఘన జరగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. హోలోగ్రామ్ ద్వారా ఎక్కడ తయారైన మద్యాన్ని ఎక్కడ అమ్ముతున్నారు అనేది కూడా తెలుసుకోవాలని.. స్టాక్ వివరాలను తెలుసుకుని తప్పు జరిగితే చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఆదాయం కోల్పోయినా పర్వాలేదని ప్రజలకు మంచి జరగాలి అని ఈ మద్యం విధానం తీసుకువచ్చామని..దీన్ని దృష్టిలో పెట్టుకుని ఇతర రాష్ట్రాల మద్యం, నకిలీ మద్యం రాకుండా చూడాల్సిన అవసరం ఉందని సీఎం ఆదేశించారు.ఈ 6 నెలల్లో బెల్ట్ షాపుల మీద 8,842 కేసులు బుక్ చేశామని.. 26 వేల లీటర్లు సీజ్ చేశామని అధికారులు చెప్పగా.. బెల్ట్ షాపుల విషయంలో ఉపేక్షించవద్దని.. వారికి మద్యం అమ్మిన షాపుల పైనా చర్యలు తీసుకోవాలని సిఎం సూచించారు. మద్యం అక్రమ తయారీని అరికట్టేందుకు, బెల్ట్ షాపులు నియంత్రణకు, మద్యం వల్ల కలిగే అనర్థాలను వివరించేందుకు నవోదయం 2.0 పేరుతో జనవరి నుంచి ప్రత్యేక కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అక్రమంగా మద్యం వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్న వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి చర్యల ద్వారా వారి జీవితాల్లో మార్పులు తెచ్చే విధంగా కార్యక్రమాలు చేపట్టనన్నట్లు అధికారులు తెలిపారు.

## తీరు మార్చుకోరా? అంటూ హైడ్రాపై హైకోర్టు సీరియస్



హైదరాబాద్ : అక్రమ నిర్మాణాల కూల్చివేతల విషయంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్ని పట్టించుకోకుండా హైడ్రా వ్యవహరిస్తోందంటూ తెలంగాణ హైకోర్టు సీరియస్ అయ్యింది. తాజాగా ఖాజాగూడలోని నిర్మాణాల్ని కూల్చివేతల్ని సవాలు చేస్తూ.. మేకల అంజయ్య తదితరులు మంగళవారం లంచ్ మోషన్ పిటిషన్ ను దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. హైడ్రా పైనా.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మీద సీరియస్ అయ్యింది. గతంలో కూల్చివేతల విషయంలో హెచ్చరికలు జారీ చేసిన తర్వాత కూడా తీరు మార్చుకోకపోవటంపై ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. నోటీసులు జారీ చేసిన 24 గంటలు గడవకముందే కూల్చివేతలు చేపట్టటం ఏమిటి? అని ప్రశ్నించింది. ఇదే తీరును ప్రదర్శిస్తే మరోసారి కోర్టు ఎదుట హాజరు కావాల్సి వస్తుందని పేర్కొంది.. అసలేం జరిగిందంటే.. శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడ గ్రామంలోని సర్వే నంబరు 18ఇలో 12,640 చదరపు గజాల స్థలంలోని నిర్మాణాలు ఎఫ్ టీఎల్ పరిధిలో ఉన్నట్లుగా హైడ్రా పేర్కొందని. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేతలు చేపడుతున్నట్లుగా మేకల అంజయ్య తదితరులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ ను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ విచారణ చేపట్టారు. హైడ్రా తరపు న్యాయవాది కటిక రవీందర్ రెడ్డి వాదనలు వినిపిస్తూ.. హైడ్రా అధికారులు అక్కడ విచారణ చేపట్టిన తర్వాతే చర్యలు తీసుకున్నట్లుగా పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. అనుమతులు తీసుకోకుండానే పిటిషనర్లు నిర్మాణాలు చేపట్టినట్లుగా పేర్కొన్నారు. వీరి వాదనలు విన్న న్యాయమూర్తి.. నోటీసులు ఇవ్వకుండానే ఎలా కూల్చివేతలు చేపడతారని ప్రశ్నించారు. నోటీసులు ఇచ్చినట్లుగా లాయర్ చెప్పగా.. 24 గంటలే టైం ఇస్తారా? అని న్యాయమూర్తి ప్రశ్నించారు. కనీసం బాధితుల వివరణ తీసుకోకుండా కూల్చివేతలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఎఫ్ టీఎల్ నిర్ధారిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారా? అని ప్రశ్నించిన న్యాయమూర్తి.. తాజాగా నోటీసులు జారీ చేసి.. పిటిషనర్ల వివరణ తీసుకున్న తర్వాత చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒకవేళ అనుమతులు తీసుకోకుండా పిటిషనర్లు ప్రహరీతో సహా ఏవైనా నిర్మాణాల్ని చేపట్టి ఉంటే.. వాటిని జీహెచ్ఎంసీ కూల్చివేయొచ్చని పేర్కొంటూ.. పిటిషన్ పై విచారణను ముగించారు. ఈ వ్యవహారం ఇప్పుడు సంచలనంగా మారింది.

# కన్సల్టెన్సీ సంస్థల పట్ల జాగ్రత్త వహించండి

గుంటూరు జిల్లా పోలీస్ తక్కువ ఖర్చులో విదేశాల్లో ఉన్నత విద్య అందిస్తామని చెప్పే కన్సల్టెన్సీ సంస్థల పట్ల జాగ్రత్త వహించండి.- డీఎస్పీ మల్లికార్జునరావు గారు.

గుంటూరు (జనం రిపోర్టర్): ఫిలిప్పీన్స్ దేశంలోనీ మెడికల్ కాలేజీల్లో సీట్లు ఇప్పిస్తామని నగదు తీసుకుని మోసం చేసిన రైట్ ఛాయిస్ జెఎస్ ప్రొఫెషనల్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రై లిమిటెడ్ కన్సల్టెన్సీ సంస్థ. సంస్థకు చెందిన 7 మందిపై కేసు నమోదు చేసి ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసిన వట్టిచెరుకూరు పోలీసులు. నకిలీ కన్సల్టెన్సీల పట్ల జాగ్రత్త వహించాలని విద్యార్థులకు, తల్లిదండ్రులకు సూచించిన పోలీస్ అధికారులు. గుంటూరు జిల్లా ఎస్పీ శ్రీ సతీష్ కుమార్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు సౌత్ డిఎస్పి గారి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ముద్దాయిల అరెస్టుకు సంబంధించిన వివరాలను వెల్లడించిన సౌత్ డిఎస్పి శ్రీ మల్లికార్జున రావు గారు, వట్టిచెరుకూరు సిఐ శ్రీ రామ నాయక్ గారు. శీలంనేని శ్రీనివాసరావు గురజాల గ్రామం, పల్నాడు జిల్లా అనే అతను తన కొడుకు అయిన అనిల్ కుమార్ ని మెడిసిన్ చదివించాలని కన్సల్టెంట్స్ ని సంప్రదించే క్రమంలో, గుంటూరు పట్టణంలోని అరండల్ పేట 6/2, లో గల రైట్ ఛాయిస్ %జీూ% ప్రొఫెషనల్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ %ూఖ ూఱణ%. ఫౌండర్, డైరెక్టర్ అయిన కన్నా రవితేజ %ూ/శీ% శౌరీలు అను అతను, పిర్యాది వాళ్ళని సంప్రదించి ఫిలిప్పీన్స్ లోని పర్పెట్యువల్ హెల్ప్ మెడికల్ కాలేజీలో సీటు ఇప్పిస్తామని మరియు వారి సంస్థ ద్వారా చాలా మంది విద్యార్థులను ఉన్నత చదువుల కోసం పంపించామని చెప్పడం జరిగినది. హైదరాబాద్ లో కూడా తమకు బ్రాంచి ఉందని, అక్కడ లోహిత మరియు రవి కుమార్ అను వారు పనిచేస్తున్నారని, స్టూడెంట్ వీసా దగ్గర నుండి కాలేజీలో %ఽ% హాస్టల్ లో చేర్పించడం వరకు మొత్తం వారే చూసుకుంటామని చెప్పి నమ్మించి బాధితుడి వద్ద నుండి సుమారు రూ.21,59,000/- నగదును కట్టించుకుని, సదరు కాలేజీలో నగదు కట్టకుండా బాధితులను మోసం చేస్తూ, కాలేజీలో నగదు కట్టమని అడిగినందుకు బాధితుని కొడుకును భయబ్రాంతులకు గురి చేస్తున్నారని బాధితుడు శీలం శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వట్టిచెరుకూరు పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగినది.



పోలీస్ వారి దర్యాప్తులో మొత్తం 7 మంది ముద్దాయిలు ఈ మోసానికి పాల్పడ్డారని తేలినది. వారి వివరాలు:

1)కన్నా బాల రవితేజ, ముట్లూరు గ్రామం, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు జిల్లా.

2)కన్నా బాల శౌరయ్య, ముట్లూరు గ్రామం, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు జిల్లా,

3)పెరమల.పల్లి లోహిత,

4)పార.రవి కుమార్, జగన్నాధ పురం గ్రామం,వీరులపాడు మండలం, %చీ=% జిల్లా.

5)మురుపాల గీతిక,

6)నారాయణ పవన్ కళ్యాణ్,

7)పొలిమేర శివ.

పైన తెలిపిన 5,6,7గురు నిందితులు ఫిలిప్పీన్స్ దేశంలో ఉంటూ కార్యకలాపాలు నిర్వహిస్తారని సమాచారం. (01.01.2025) ముట్లూరు గ్రామంలో కన్న బాల రవితేజ, కన్నా బాల సౌరయ్య, పారా రవికుమార్ అనే ముగ్గురిని వట్టిచేరుకూరు పోలీసు వారు అరెస్ట్ చేయడం జరిగినది. ఈ కేసులో మిగిలిన నలుగురు నిందితులు అయిన పెరమలపల్లి లోహిత( హైదరాబాద్ బ్రాంచ్ నందు కార్యకలాపాలు నిర్వహిస్తూ ఫిలిప్పీన్స్ దేశం వెళ్లి వస్తూ ఉంటుంది) అదేవిధంగా ఫిలిప్పీన్స్ లో ఉంటున్న మురుపాల. గీతిక నారాయణ.పవన్ కళ్యాణ్, పొలిమేర శివ అనే వారి మీద కూడా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డిఎస్పి గారు తెలిపారు. నిందితులు బాధితుల వద్ద నుండి ఫీజుల కోసం నగదును కట్టించుకుని, సదరు కాలేజీల వారికి కట్టకుండా వారి సొంతానికి వాడుకుంటూ, విద్యార్థుల యొక్క పాస్ పోర్ట్ మరియు వీసాలను వీరివద్దనే ఉంచుకొని, కాలేజి ఫీజులు కట్టమని అడిగిన విద్యార్థులపై తప్పుడు కేసులు పెడతామని పిల్లల తల్లిదండ్రులను నిందితులు బెదిరిస్తూ భయబ్రాంతులకు గురి చేస్తున్నారని మా దర్యాప్తులో తెలినదని డిఎస్పీ గారు తెలిపారు. కావున ఉన్నత చదువుల నిమిత్తం విదేశాలకు వెళ్లాలనుకునే విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు నకిలీ కన్సల్టెన్సీల బారినపడి మోసపోరాదని, ఒకటికి రెండుసార్లు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని, ఎవరైనా ఎటువంటి బెదిరింపులకు పాల్పడిన వెంటనే పోలీసు వారిని సంప్రదించాలని డిఎస్పీ గారు సూచించారు. నిందితులు కన్సల్టెన్సీ సంస్థ నందు ఉపయోగించిన ఒక లాప్టాప్, మూడు సెల్ ఫోన్లు, ఒక పాస్పోర్ట్ ను పోలీస్ వారు సీజ్ చేయడం జరిగినది. నిందితులను అరెస్టు చేయడంలో కృషిచేసిన వట్టి చెరుకూరి సిఐ రామానాయక్ గారిని, హెడ్ కానిస్టేబుల్ %దీ%. శ్రీనివాసరావు, కానిస్టేబుళ్లు శేఖర్, ప్రకాష్ బాబు,ప్రసాద్, పోతురాజులను డిఎస్పీ గారు అభినందించారు.

## పొన్నూరులో భీమా కోరేగావ్ మహర్ మృతవీరుల సంతాప ర్యాలీ




పొన్నూరు జనవరి 1. జనం రిపోర్టర్: పొన్నూరు పట్టణం అంబేద్కర్ సెంటర్ వద్ద బుధవారం భీమా కోరేగావ్ మహర్ మృత వీరుల దినోత్సవం సందర్భంగా ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.పౌర హక్కుల సంఘం జిల్లా నాయకుడు డాక్టర్ టి రాజారావు మాట్లాడుతూ మహారాష్ట్ర పూణే జిల్లా భీమా నది కోరేగావ్ గ్రామ వద్ద బ్రాహ్మణయు లకు మహర్ల కు 1818లో జరిగిన పోరాటంలో 49 మంది దళితులు అమరులయ్యారని తెలిపారు.దళితుల ఆత్మగౌరవాన్ని నిలిపేందుకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వర్ధిల్లాలి దళితుల ఆత్మగౌరవ ప్రతిఘటన పోరాటాలు అంబేద్కర్ ఆశయాలు వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. కార్యక్రమం లో మానవ హక్కుల వేదిక నాయకులు జిఎస్ రాయల్, ద్రావిడ సమ్మేళన ట్రస్ట్ చైర్మన్ ఆకురాతి మురళీకృష్ణ, కుల వివక్ష పోరాట సమితి నాయకుడు శ్రీనివాస్, మన్నెం కిషోర్, గుడిసె నివాసుల సంఘం నాయకులు బలగాలి వెంకటేశ్వర్లు , అంబేద్కర్ వాది షేక్ సుభాని అడ్వకేట్ ఆనంద్ న్యాయవాది గుమస్తాల నాయకుడు హేమంత్, ఏరా శీను ప్రజాసంఘాల నాయకుడు ఆరేటి రామారావు, పలువురు ప్రజా సంఘాల అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## కలెక్టర్ నాగలక్ష్మి కి శుభాకాంక్షలు తెలిపిన కమిషనర్



పొన్నూరు జనవరి 1. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు జనవరి 1 నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం గుంటూరు కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## శాసన మండలి చైర్మన్ కు శుభాకాంక్షలు వెల్లువ...



భీమవరం, జనవరి 01 జనం రిపోర్టర్: శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు నివాసంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. అభిమానులు, అధికారులు, పార్టీ శ్రేణుల మధ్య శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు కేకు కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి కూడా శుభాశీస్సులు అందిస్తుందని ఆయన వెల్లడించారు.

## ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు
## నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన..






నార్పల / **జనవరి 1(జనం రిపోర్టర్):** ఆలూరు సాంబ శివారెడ్డి. అనంతపురం జిల్లా ప్రజలందరూ నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో, అభివృద్ధి చెందాలని అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి నేత ఆలూరు సాంబశివారెడ్డి ఆకాంక్షించారు. అనంతపురం నగరంలో ఉన్న ఆయన స్వగృహం నందు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుతున్నారు. ఆలూరు సాంబశివారెడ్డికి వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజాప్రతినిధులు అభిమానులు పలువురు మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వైయస్ఆర్సీపీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ.. గత అనుభవాలను నెమరేసుకుంటూ పొరపాట్లకు తావు లేకుండా నూతన ఆలోచనలతో ప్రజలంతా ముందుకు సాగాలన్నారు. ప్రజలకు కూటమి ప్రభుత్వం నెరవేర్చలేని హామీలను ఇచ్చి వాటిని నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు మరోసారి మోసపోకుండా వైఎస్ఆర్సిపిని గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపిన గుంటూరు ట్రాఫిక్ డిఎస్పి రమేష్



గుంటూరు(జనం రిపోర్టర్): గుంటూరు ట్రాఫిక్ డిఎస్పి రమేష్ గారు ముందుగా గుంటూరు పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గుంటూరు పట్టణంలో నూతన సంవత్సర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు గానే ట్రాఫిక్ సిబ్బంది ని అలెర్ట్ చేశాము.అన్ని ప్రదేశాలలో ట్రాఫిక్కు ఎలాంటి అంతరాయం జరగలేదు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు సుమారు గా ఒక 25 వరకు నమోదు చేశాము. ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్ కేసు లు ఎలాంటి వి నమోదు కాలేదు. స్పెషల్ డ్రైవ్ నిర్వహించాము. రాత్రి మొత్తం మా సిబ్బంది విధులు నిర్వహించారు. ముఖ్యంగా గుంటూరు పట్టణంలో ట్రాఫిక్ సిగ్నల్స్ సమస్యను తొలగించాము. ఈ ట్రాఫిక్ సిగ్నల్స్ సమస్యలు ను తొలగించడానికి మాకు ముఖ్యంగా ఎస్పీ గారు, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గారు, తూర్పు ఎమ్మెల్యే గారు మాకు అన్ని విధములుగా సహకరించారు. భవిష్యత్తులో గుంటూరు పట్టణంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలను లేకుండా చూస్తాము. ప్రజలందరూ మాకు సహకరిస్తే గుంటూరు పట్టణంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తవు, ప్రజలు కూడా అందుకు మాకు సహకరించాలి. 3 వంతెనలు దగ్గర మరమ్మత్తులు జరుగుతున్న సందర్భంగా ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా చేస్తున్నాము అందుకు మాకు సహకరిస్తున్న వాహనదారులకు ధన్యవాదములు తెలుపుకుంటున్నాను. పట్టణంలో ఎక్కడైనా ట్రాఫిక్ సమస్యలు ఉంటే తప్పకుండా మాకు తెలియపరచవలసిందిగా కోరుకుంటున్నాము.

## మాజీ ఎమ్మెల్యే గ్రంధి ఇంటికి వేలాది ప్రజల వెల్లువ...
### పార్టీలకతీతంగా తరలివచ్చిన ప్రజలు....
### ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే గ్రంధి..



భీమవరం జనవరి 01 జనం రిపోర్టర్: నూతన సంవత్సర దినోత్సవ వేడుకలు సందర్భంగా భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఇంటికి పార్టీలకు అతీతంగా వేలాదిమంది ప్రజలు , అభిమానులు హాజరై ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గతంలో కంటే ఈ ఏడాది ఎక్కువ శాతం మంది ప్రజలు తరలి వచ్చారు. గ్రంధి శ్రీనివాస్ వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలకతీతంగా భీమవరం నియోజకవర్గం నుండే కాకుండా జిల్లాలోని నలుమూలల నుండి పెద్ద ఎత్తున అభిమానులు, ప్రజలు తరలివచ్చి తనకు శుభాకాంక్షలు తెలియజేయడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఇంతటి అవకాశం కల్పించిన నా తల్లిదండ్రులకు, అధికారంతో పని లేకుండా ఎప్పుడూ తనను అభిమానించే ప్రతి ఒక్కరికి తాను రుణపడి ఉంటానని ఆయన స్పష్టం చేశారు.

## జనం రిపోర్టర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన
## ఏపీ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ / **జనవరి 1(జనం రిపోర్టర్):** జనం రిపోర్టర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఏపీ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, జనసేన పార్టీ నందిగామ నియోజకవర్గ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోగంటి బాబు, జనం రిపోర్టర్ ఉమ్మడి కృష్ణా జిల్లా బ్యూరో షేక్ ముస్తఫా, ప్రైమ్ నైన్ రిపోర్టర్ సింగంశెట్టి సత్యనారాయణ, వనిత ఉమ్మడి కృష్ణా జిల్లా బ్యూరో సీతారాం, నైన్ వి న్యూస్ రిపోర్టర్ సుభాని, పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు

## విజ్ఞాన్స్ యూనివర్సిటీలో
## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు







పొన్నూరు జనవరి 1. జనం రిపోర్టర్: చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ, విజ్ఞాన్స్ లారా, విజ్ఞాన్స్ ఫార్మసీ, విజ్ఞాన్స్ జూనియర్ కాలేజీలలోని విద్యార్థుల ఆధ్వర్యంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కోటి ఆశలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించడానికి సరికొత్త మార్గాలను అన్వేషించాలన్నారు. నూతన టెక్నాలజీలపై అవగాహన పెంచుకున్న విద్యార్థులకు మాత్రమే భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు దక్కుతాయని తెలిపారు. 2025 సంవత్సరంలో విద్యార్థులు కష్టమైన లక్ష్యాన్ని ఎంచుకుని... వాటిని సాధించేందుకు పట్టుదలతో కృషిచేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో 2025వ సంవత్సరానికి గాను తీర్మానించిన ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్స్ యూనివర్సిటీవైస్ చాన్స్లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ విద్యార్థులకు నైపుణ్యంతో పాటు పరిశోధనాత్మక ఆలోచనలు కలిగిన విద్యా విధానం ఉండాలని తెలిపారు. కార్పొరేట్ ప్రపంచంలో యువతకు విస్తృత అవకాశాలున్నాయని, వాటిని సాధించేందుకు అవసరమైన సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి కేక్ను కట్ చేశారు. నూతన సంవత్సర వేడుక కార్యక్రమంలో వర్సిటీ ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, మాజీ డీజీపీ, విజ్ఞాన్స్ యూనివర్సిటీ అడ్వైజర్ మాలకొండయ్య, లారా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.ఫణీంద్రకుమార్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాసబాబు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జే.మోహన్ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 3న ఉచిత కంటి పరీక్షా శిబిరం

అమరచింత వనపర్తి జనవరి 1 జనం రిపోర్టర్: అమరచింత పట్టణంలోని దేశాయి మురళీధర్ రెడ్డి ప్రాథమిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి కందూరు రాంరెడ్డి లైన్స్ క్లబ్ ఏనుకొండ మహబూబ్ నగర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో తేదీ 3 జనవరి 2025 శుక్రవారం రోజు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడును కంటి చూపు బాధితులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని కలాం పాషా బుధవారం కోరారు. దూరం చూపు దగ్గర చూపు కళ్ళు మసకబారడం లాంటి కంటి చూపు బాధితులు కంటి సమస్యలపై ఇబ్బందులు పడుతున్న వారికి కందూరు రాంరెడ్డి లైన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి వారు ఉచిత కంటి ఆపరేషన్ క్యాంపును నిర్వహిస్తున్నారు. ఈ శిబిరంలో పాల్గొనేవారు ఆధార్ కార్డు రేషన్ కార్డు తీసుకొని రాగలరు కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం కంటి ఆపరేషన్ కొరకు మహబూబ్ నగర్ బస్సులో తీసుకెళ్లి ఆపరేషన్లు అనంతరం గమ్యస్థానానికి చేరుస్తారు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దేశాయి ప్రకాష్ రెడ్డి సేవాసమితి అధ్యక్షులు తెలిపారు.

## సమస్యల పరిష్కారానికై
## నేడు చలో మునిసిపాలిటీ ముట్టడి కార్యక్రమం
### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కే రాజన్న



అమరచింత వనపర్తి జనవరి 1 జనం రిపోర్టర్: గ్యాస్ సిలిండర్ సబ్సిడీ జీరో విద్యుత్ బిల్లు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో నేడు అమరచింత మున్సిపాలిటీ ముట్టడి కార్యక్రమం చేపట్టినట్లు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కే రాజన్న తెలిపారు. పట్టణంలో లబ్ధిదారుల దగ్గరికి వెళ్లి సమస్య పరిష్కారానికి చలో మున్సిపల్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. గ్యాస్ సిలిండర్ సబ్సిడీ విద్యుత్ జీరో బిల్లు అమలు చాలామంది లబ్ధిదారులకు ఇవి చేరటం లేదు.ఇవి అమలు కావడం కోసం చలో మున్సిపల్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. లబ్ధిదారులందరూ ఆధార్ కార్డు రేషన్ కార్డు బ్యాంక్ అకౌంట్ సిలిండర్ బుక్ జిరాక్స్ తీసుకొని ఉదయం 10 గంటలకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయం దగ్గరికి రావాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ప్రసాద్, మండల నాయకులు భక్తి, కురుమన్న, సామేలు, మసలమాని రాంచందర్, జి లాని ప్రేమరత్నం తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి




పొన్నూరు జనవరి 1 జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు మండలం నిడుబ్రోలు, పొన్నూరు గ్రామాలలో బుధవారం పొన్నూరు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వరి పరిశోధన రకాలైనటువంటి ఆర్జీయల్ 7034, ఆర్జీయల్ 7039 వరి రకాలలో పంట కొత్త ప్రయోగాలను అధికారులు నిర్వహించారు. ఆర్జీయల్ 7034 రకం ఎకరా దిగుబడి 36 బస్తాలలో , ఆర్జీయల్ 70 39 వరి రకం 30 బస్తాలలో నమోదు చేయడం జరిగింది. రెండు రకాలు అగ్గి తెగులు, పాము పొడ తెగులు, సుడి దోమ నుండి తట్టు కునే లక్షణాలు కలిగి ఉన్న రకాలనీ అధికారులు తెలిపారు. వీటి పంట కాలం 140 నుండి 145 రోజుల వరకు ఉంటుందన్నారు. ఈ రెండు రకాలను నిడుబ్రోలు లో నన్నపనేని శివరామకృష్ణ రైతు పొలం లో ఈ ఖరీఫ్ కాలంలో పరీక్ష చేయడం జరిగిందన్నారు. రైతులు మేలైన పంటల దిగుబడికి వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి లాం శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ వెంకటలక్ష్మి , స్థానిక మండల వ్యవసాయ అధికారి దేగల వెంక ట్రామయ్య, రైతు సేవ కేంద్రం సిబ్బంది ప్రియాంక , సురేష్ బాబు, రైతులు నన్నపనేని శివరామకృష్ణ, రంగనాయకులు హాజరైనారు.

## సంజన డెవలపర్స్ కు ఐటీ క్లీన్ చిట్
### జానీకి కలిసొచ్చిన నూతన సంవత్సరం..
### బ్యాంకు లాకర్లు, కార్యాలయాలు సీజ్ నుండి విడుదల..



భీమవరం, జనవరి 01జనం రిపోర్టర్: రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన పశ్చిమగోదావరి జిల్లా భీమవరం కు చెందిన సంజన డెవలపర్స్ కు ఇన్కమ్ టాక్స్ అధికారులు నూతన సంవత్సరం రోజు బుధవారం క్లీన్ చిట్ ఇచ్చారు. ఇటీవల సంజన డెవలపర్స్ కు చెందిన పలు కార్యాలయాలపై ఐటి అధికారులు దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ దాడుల్లో సంస్థకు చెందిన పలు కార్యాలయాలను, బ్యాంకు లాకర్లను సీజ్ చేసిన ఐటీ అధికారులు విచారణ అనంతరం కార్యాల యాలను, బ్యాంకు లాకర్లను సీజ్ నుండి విడిపించారు. దీంతో సంజన డెవలపర్స్ అధినేత జానీ మాట్లాడుతూ తమ సంస్థ ఎప్పుడూ కూడా ప్రభుత్వ నిబంధనల మేరకు అధికారికంగా నడుస్తుందని అన్నారు. కష్టమర్ల శ్రేయస్సు కోసం తాము పనిచేస్తూ వారికి ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామని వెల్లడించారు. తమ కార్యాలయాలను సీజ్ నుంచి విడిపించిన ఐటీ అధికారులకు, అదే మాదిరిగా కష్టకాలంలో ఉన్నప్పుడు సహకరించిన కష్టమర్లకు, మిత్రులకు, అభిమానులకు జానీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కొత్త సంవత్సరంలో ఐటి అధికారులు తనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ కొత్త ఏడాది వ్యాపారాన్ని మరింత వృద్ధిగా చేసుకోవాలని సూచించి వెళ్లారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

# నార్పల మండల ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు

మీ ఆకుల విజయ్ కుమార్(బాబు)



నార్పల / **జనవరి 1(జనం రిపోర్టర్):** మండల ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నార్పల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ అలియాస్ బాబు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి టిడిపి పార్టీ కార్యకర్తలు, అభిమానులు, రైతులు తదితరులు ఆకుల విజయ్ కుమార్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తమకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయటానికి వచ్చిన అతిథులందరినీ, టిడిపి పార్టీ కార్యకర్తలను, అభిమానులను అందరికీ ఆప్యాయంగా పోతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ వచ్చిన వారందరికీ ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజన సదుపాయంను కల్పించారు. ఆకుల విజయకుమార్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయుటకు టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పోటెత్తారు. నార్పల ప్రజలందరికీ, రైతన్నలకు, సోదరీ సోదరీమణులు ఈ నూతన సంవత్సరం వెలుగులు నింపాలని కోరుతూ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎం,బి కర్మేలు చర్చిలో నూతన సంవత్సర వేడుకలు



అమరచింత వనపర్తి జనవరి 1 జనం రిపోర్టర్: అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని మెనోనైట్ బ్రదరన్ చర్చిలో బుధవారం నూతన సంవత్సరం వేడుకలను క్రైస్తవ సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని క్రైస్తవ సోదరీ సోదరీమణులు నూతన వస్త్రాలను ధరించి చర్చికి



చేరుకున్నారు. అక్కడ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహి. పాస్టర్ హ్యాపీ పాల్ దైవజనులు క్రీస్తు బోధనలను క్రైస్తవులకు వినిపించారు. ప్రపంచ శాంతి కోసం ప్రతి క్రైస్తవుడు ప్రార్థించాలన్నారు. కొత్త సంవత్సరం అంతా ఆ ప్రభు కృప క్రైస్తవులందరిపై ఉండాలని ఆయన ఈ సందర్భంగా ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు సువార్త ప్రకారంగా ప్రతి క్రైస్తవుడు నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీనివాస్ పీటర్ ప్రధాన కార్యదర్శి దీన కుమార్ సహాయ కార్యదర్శి విజయ్ కుమార్ కోశాధికారి ప్రకాశం తో పాటు దైవజనులు క్రైస్తవలు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులు నూతన సంవత్సర శుభాకాంక్షలు




రేపల్లె జనవరి 1 జనం రిపోర్టర్: సీఐటీయూ కార్యాలయంలో రేపల్లె భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ) ఉన్న యూనియన్ సమావేశంలో కార్మికులు అందరికి నూతన సవ త్సరంలో మంచి జరగాలి..లి ఈ సమావేశంలో భవిష్యత్లో భవన నిర్మాణ కార్మికుల సమస్యలుపై,బిల్డింగ్ వెల్ఫర్ బోర్డును రక్షించుకోవటానికి, పెండింగ్ క్లయమ్స్ విడుదల చేయాలని కోరుతూ భవన నిర్మాణ కార్మికులు సిద్ధం కావాలని సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్,మరియు భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) బాపట్ల జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ. ధర్మరాజు పిలుపునిచ్చారు ముందుగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేకును సంఘం నాయకులు కట్ చేయటం జరిగింది.ఆనంతరం మాట్లాడుతూ కార్మికుల హక్కులు కోసం రాబోయే కాలంలో నూతన ఉత్సాహంతో భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై పనిచేయాలని,రాష్ట్రంలో బిల్డింగ్ వెల్ఫర్ బోర్డు పేరుకే ఉంది,2019 సెప్టెంబర్ నుంచి అని రకాల క్లయమ్స్ అపి వేయటం ద్వారా ప్రమాదాల్లో చనిపోయిన వారి కుటంబాలు రోడ్డునా పడ్డాయన్నారు,రాష్ట్రంలో పెద్ద ఎత్తున భవన నిర్మాణ కార్మికులు ఇసుక సమస్యతో ఉపాధి కోల్పోతున్నారు, కనీసం భవిష్యత్తులో ఇప్పటి నుంచి అయన నూతన సంవత్సరంలో భవన నిర్మాణ కార్మికులు,ఇతర కార్మికులు సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలోబిక్షాలు,నాంచారయ్య శంకర్,రాజు,ఉమా పాల్గొన్నారు...

## వైఎస్ఆర్సిపి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు




పొన్నూరు జనవరి 1. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో బుధవారం పొన్నూరు నియోజకవర్గం సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పొన్నూరు ఎంపీపీ భవనం పద్మ లీలతో పాటు నియోజకవర్గంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ కౌన్సిలర్, వైయస్సార్సీపీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నూతన సంవత్సర వేడుకల కేకులు కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. అనంతరం సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రారంభంలో రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి పార్టీ బలపడుతుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఆరు నెలలు పాలన లో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రానున్న రోజుల్లో వైఎస్ఆర్సిపి అధికారాన్ని చేజిక్కించుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొని సమన్వయకర్త అంబటి మురళీకృష్ణకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## యూటిఎఫ్ ఉపాధ్యాయునికి సన్మానం

**విశ్రాంత ఉపాధ్యాయుడును సన్మానిస్తున్న యూటిఎఫ్ ఉపాధ్యయ సంఘ నాయకులు.**



మొగల్తూరు,జనవరి1, జనం రిపోర్టర్: ఐఖ్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవ సంబరాల్లో భాగంగా మొగల్తూరులో యూటిఎఫ్ సంఘ బలోపేతానికి ఎక్కువ గా కృషి చేసిన విశ్రాంత ఉపాధ్యాయుడు యాతం పాండురంగారావును యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం బుధవారం ఘనంగా సన్మానించింది. ఈసందర్భంగా మండల యూటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొల్లాటి బ్రహ్మయ్య, చింతపల్లి కృష్ణమోహన్, చింతలపూడి శ్రీనివాస్లు మాట్లాడుతూ మొగల్తూరులో యూటిఎఫ్ భవన నిర్మాణంలో పాండురంగారావు కీలకపాత్ర పోషించారన్నారు. నరసాపురం వైఎన్ కళాశాలలో అధ్యాపకుడుగా మొగల్తూరు మండల పరిషత్ పరిధిలో పలు పాఠశాలల్లో ఉపాధ్యాయుడుగా 24 సంవత్సరాలు సేవలందించి ఎందరో మంది విద్యార్థులను ఉన్నతమైన పౌరులుగా తీర్చిదిద్దారన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూటిఎఫ్ ఉపాధ్యాయ లు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



రేపల్లె జనవరి 1 జనం రిపోర్టర్: నియోజకవర్గంలోని పట్టణం మరియు గ్రామాల్లో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం రాత్రి 10 గంటల నుండి తెల్లవారుజాము రెండు గంటలకు అన్ని దేవాలయాల్లో క్రైస్తవ చర్చిలలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు సరిగాయి. స్థానిక ఏ ఈ ఎల్ సి చర్చిలో సంఘ కాపరి పుట్టాబ్రహం దైవ సందేశాన్ని అందించారు ఇండియా రూరల్ ఇవాంజెలికల్ చర్చి లో డాక్టర్ ఇమ్మానియేల్ రెబ్బ దైవ సందేశాన్ని అందించారు అన్ని చర్చిలలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకుంటూ కేకులను కట్ చేశారు. నూతన సంవత్సర వేడుకలకు పట్టణమంతా విద్యుత్ దీపాలతో దేవాలయాలను విద్యుత్ దీపాలతో శోభయ మానంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో డెలికేట్స్ జి ప్రశాంత్ కుమార్ సిహెచ్ శ్యాంబోస్ ఎల్సిసి మెంబర్లు ఆర్ నిఖిల్ దేవ్ శామ్యూల్ రాజ్ పి రమేష్ జి ఆనంద్ బాబు కే డానియల్ పిసిసి మెంబర్లు ఎం పరిమళగీత సిహెచ్ డానియల్ రాజు ఆర్ సువర్ణ కుమారి ఎం విజయ్ కుమార్ కే రాజ భూషణ్ పాల్గొన్నారు

## క్లాస్ వన్ కాంట్రాక్టర్ జయప్పను కలిసిన 17 వార్డ్ యువ నాయకులు



మడకశిర / **జనవరి 1(జనం రిపోర్టర్):** మడకశిర పట్టణం క్లాస్ వన్ కాంట్రాక్టర్ జయప్ప ను 17 వార్డ్ యువనాయకులు కలిసి పుట్టిన రోజు మరియు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియ చేసారు..ఈ కార్య క్రమంలో మడకశిర 17 వార్డ్ యూత్ సభ్యులు ఆర్ కె హరీష్, చెక్ పోస్ట్ ఎన్ రాజశేఖర్, మురళీ బాబు, పవన్ కళ్యాణ్, సంతోష్,నాగేంద్ర,తనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## భర్తను కర్రతో కొట్టి చంపిన భార్య

**నిజాంపట్నం మండలం కొత్త పాలెంలో హత్య... భర్తను కర్రతో కొట్టి చంపిన భార్య**



నిజాంపట్నం / **జనవరి 1(జనం రిపోర్టర్):** నిజాంపట్నం పట్నం మండలం కొత్త పాలెంలో నూతన సంవత్సరములో హత్య కేసు గ్రామంలో కలకలం రేపింది బుధవారం అమరేంద్ర బాబును చంపిన భార్య అరుణ మద్యం మత్తులో భార్య భర్తల మధ్య జరిగిన గొడవ జరగడంతో ఘర్షణలో కర్రతో తల పై కొట్టిన భార్య అక్కడికి అక్కడే మృతి చెందిన భర్త అమరేంద్ర బాబు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.భర్త అమరేంద్ర బాబును చంపిన భార్య అరుణ మద్యం మత్తులో భార్య భర్తల మధ్య జరిగిన గొడవ ఘర్షణలో కర్రతో తల పై కొట్టిన భార్యఅక్కడికి అక్కడే మృతి చెందిన భర్త అమరేంద్ర బాబు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్య శాలలోని మార్చురికి తరలించారు

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలంగాణ ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసిన నవాబుపేట్ మండలం బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంతి కుమార్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ జనవరి 1 (జనం రిపోర్టర్): తెలంగాణ రాష్ట్రంలోనిమాజీ ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావు ను కలిసిన నవాబుపేట మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంతి కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ వారిఅభినందనలతో జనవరి ఒకటో బుధవారం వికారాబాద్ జిల్లా నవపేట్ మండలం తెలంగాణ ఉద్యమ కారుడు అయినటువంటి గణపురం శాంతి కుమార్. వారికి ఇచ్చిన ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని గతంలో తెలంగాణ రాష్ట్రం రావడానికి ఆదేశాల మేరకు అనేక రకాలుగా ఉద్యమం కారుడై ఉద్యమాలు చేస్తూ అనేక రకాలుగా కేసులకు నమోదయి పాటుపడుతూ వారికి ఉన్న వాదన ఏమిటంటే తెలంగాణ రాష్ట్రం రావడానికి దేనికైనా సిద్ధం అంటూ వారు అనేక రకాలుగా కేసులకు భయపడకుండా తెలంగాణ రాష్ట్రం కొరకు అనేక రకరకాలుగా ఇబ్బందులు పడిన కానీ తెలంగాణ రాష్ట్రం సాధించాలని వారి ఉద్దేశంతో నవాబుపేట మండల పరిధిలోని వివిధ గ్రామం యువకులను తెలంగాణ రాష్ట్రం రావడానికి ఎన్నో పడిన గొప్ప మహానేత గణపురం శాంతి కుమార్ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తో ఐశ్వర్యాల సుఖశాంతులతో ఉండాలని ఘనపురం శాంతి కుమార్ నూతన సంవత్సర శుభ సందర్భంగా మాజీ ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావు ను కలిశి ఈ సందర్భంగాపుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. బీఆర్ఎస్ నవాబ్ పేట మండలం వర్కింగ్ ప్రెసిడెంట్, గణపురం శాంతి కుమార్ . మంగళవారం హైదరాబాద్ లో కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరం సందర్భంగా కేటీఆర్ కు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి గారిని కలిసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేసిన నీలం మధు..

**రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూనే రాష్ట్రాని సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కాంగ్రెస్ మెదక్ పార్లమెంట్ కాంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.**



జిన్నారం జనం రిపోర్టర్ ప్రతినిధి జనవరి 01: నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని హైదరాబాదులోనీ ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ కాంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్. దీనికి స్పందనగా ముఖ్యమంత్రి కూడా చిరునవ్వుతో నీలం మధు ముదిరాజ్ కు అందరూ బాగుండాలని నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఓ పక్క సంక్షేమం, మరోపక్క అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నారని నీలం మధు ముదిరాజ్ తెలిపారు. అర్అర్ఆర్, మూసీ నది ప్రక్షాళన వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టి ప్రజలకు ఎంతో ఉపయోగపడే విధంగా అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి మనందరం ఎల్లవేళలా అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. కాంగ్రెస్ పాలన అంటే ప్రజాపాలనకు నిలువెత్తు నిదర్శనమని తెలిపారు.

## గుంటూరు సౌత్ సబ్ డివిజన్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డిఎస్పి మల్లికార్జున రావు గారు.



గుంటూరు(జనం రిపోర్టర్): గుంటూరు సౌత్ సబ్ డివిజనల్ డిఎస్పి మల్లికార్జున రావు గారు గుంటూరు సౌత్ సబ్ డివిజనల్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా, ఆయురారోగ్యంగా నూతన సంవత్సర వేడుకలను చేసుకోవాల్సిందిగా కోరుకున్నారు. గుంటూరు సౌత్ సబ్ డివిజనల్ పరిధిలోని నల్లపాడు, వట్టి చెరుకూరు, ప్రత్తిపాడు, పెదనంది పాడు, కాకుమాను పోలీస్ స్టేషన్ పరిధిలో నూతన సంవత్సర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు గానే మా పోలీస్ సిబ్బంది అలెర్ట్ అయి ప్రజలకు అవగాహన కల్పించి పటిష్ట బందోబస్తు చేశాము అని తెలియజేశారు. ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్ లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రాత్రి మొత్తం పూర్తిస్థాయిలో పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారు. గుంటూరు సబ్ డివిజనల్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో అనుమానంగా తిరుగుతున్న కొత్త వ్యక్తులు ఎవరు అయినా కనిపిస్తే మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వవలసిందిగా డీఎస్పీ తెలియపరిచినారు.

## ఎటపాక తహసిల్ కార్యాలయానికి జె.కె.సి ట్రస్ట్ ఇన్వెర్టర్ వితరణ




ఎటపాకజనవరి ఒకటిజనం రిపోర్టర్: ఎటపాక తహసిల్దార్ కార్యాలయానికి జెకెసి ట్రస్ట్ చైర్మన్ 20వేల రూపాయల విలువగల విద్యుత్ ఇన్వెర్టర్ను తాసిల్దార్ కారం సుబ్బారావు కు అందజేశారు. రెవెన్యూ కార్యాలయానికి వచ్చే ప్రజలకు తరచూ విద్యుత్ అంతరాయం కలగడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్న నేపథ్యంలో తాసిల్దార్ అభ్యర్థన మేరకు ప్రజా సౌకర్యార్థంప్రజలకు సేవలు అందించడం కోసం విద్యుత్ ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకొని ఇన్వర్టర్ ను జెకె సిటీ ట్రస్ట్ ద్వారా పొందడం జరిగిందని జమాల్ ఖాన్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో దేవయ్య, సర్వేయర్ జగన్నాథరావు, జే కే సి ట్రస్ట్ సభ్యులు జావేద్, రాచూరి చంద్రశేఖర్, రసూల్, నటరాజ్, బాబు, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్తుల రాష్ట్ర మహాసభ ఛలో కరీంనగర్....

**డిజేఎఫ్ 5వ. మహాసభ పోస్టర్ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చే ఆవిష్కరణ....**




రామగుండం/ **జనవరి 1(జనం రిపోర్టర్):** పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం లో జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి, జాతీయ కార్యదర్శి సబ్బితం లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు మోటపలుకుల.వెంకట్, రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు కోల శ్రీనివాస్ పిలుపుమేరకు బుధవారం పెద్దపల్లి జిల్లా డిజేఎఫ్ ఉపాధ్యక్షులు కన్నూరి రాజు ఆధ్వర్యంలో... స్థానిక రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ డీజేఎఫ్ యూనియన్ కలిసి వారికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి డీజేఎఫ్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జాతీయ కమిటీగా ఏర్పాటు అయినా డీజేఎఫ్ డెమొక్రటి జర్నలిస్టు ఫెడరేషన్, విలేకరుల హక్కుల కోసం, విలేకరులకు ప్రభుత్వం నుండి రావలసిన ఉచిత విద్య, వైద్యం అనే నినాదంతో జనవరి 10న ఉద్యమాల పోరుగడ్డ మన కరీంనగర్ జిల్లాలో ఏర్పాటు చేస్తున్న డిజేఎఫ్ సమావేశానికి, జాతీయ, రాష్ట్ర,వివిధ జిల్లాల, మండలాల విలేకరులు అధిక సంఖ్య లో సభ కు రావాలని, విలేకరుల హక్కుల కోసమే ప్రతి నిమిషం పోరాటం చేస్తున్నటువంటి డిజేఎఫ్ మహాసభ నిర్వహించడం జరుగుతుంది. ఈ సమావేశానికి వందల...వేలాదిగా డిజేఎఫ్ విలేఖరులు హక్కుల కోసం ప్రజా శ్రేయస్సు కోసం పోరాడే విలేకరులకు ఎంతైనా తమ హక్కుల కోసం పోరాడే సమయం ఆసన్నమైందన్నారు.ఈ కార్యక్రమంలో డిజేఎఫ్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కన్నూరి రాజు,పోలుదాసరి రజిత,శివరాజ్ కుమార్, పోతుల జాన్,గూడూరి లవన్ కుమార్, మాదాంశెట్టి సురేష్, సదానందం, పాల్గొని పిలుపునిచ్చారు.

## నాయకుల గృహాల వద్ద నూతన సంవత్సర వేడుకలు




రేపల్లె జనవరి 1 జనం రిపోర్టర్: నూతన సంవత్సర వేడుకలకు నాయకుల గృహాల వద్ద కార్యకర్తల సందడి జరిగింది బుధవారం స్థానిక టిడిపి కార్యాలయం వద్ద రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు శాఖ మాత్యులు అనగాని సత్య ప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు నియోజకవర్గ ప్రజలు క్యూలు కట్టారు దీంతో వచ్చిన కార్యకర్తలకు అభిమానులకు భోజన సౌకర్యం కల్పించారు. నియోజకవర్గంలోని చెరుకుపల్లిలో వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ డాక్టర్ ఈఊరు గణేష్ కు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పూలమాలతో దుశ్యాలు వాళ్లతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే పట్టణంలోని వైసీపీ నాయకులు చిమట బాలాజీ చిత్రాల ఊగదులకు వైసీపీ నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు ఉండవల్లిలో రాష్ట్ర మాజీమంత్రి మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు గృహం వద్ద పండుగ వాతావరణం నెలకొంది రేపల్లె నియోజకవర్గం లోని అనేకమంది అభిమానులు మోపిదేవి వెంకటరమణారావుని కలిసి దుశ్యాలువ పూలమాలలతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఆయా కార్యక్రమాల్లో పంతాన్ని మురళీధర్ పంతాన్ని సాయికుమార్ రేపల్లె రామాంజనేయులు బొమ్మిడి రామకృష్ణ అల్లం శెట్టి శ్రీనివాసరావు గద్దం రాధాకృష్ణమూర్తి చిత్రాల ఓబేదు చిమట బాలాజీ అన్ని పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక





## నూతన సంవత్సరం శుభసందర్భంగా

నార్పల / **జనవరి 1(జనం రిపోర్టర్):** మండలం నలు మూలల నుంచి వచ్చి నార్పల మండల, ఆకుల విజయకుమార్ అలియాస్ బాబు, మండల అధికారులు, కూటమి మండల నాయకులు కార్యకర్తలు, మరియు పాత్రికేయ మిత్రులు, కుల సంఘాల నాయకులు, , కోప్షన్ నెంబర్ మాజీ, మహమ్మద్ సలహా, ఆర్ఎంపీ డాక్టర్, ఇస్మాయిల్,ఎంపీటీసీ లు , వేణు,ఇలా పార్టీలకు అతీతంగా, ప్రతి ఒక్కరు వచ్చి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేసారు.

## పాడే మోసిన ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెస్ రఘు



మడకశిర జనవరి 01 జనంరి పోర్టర్ : మండల పరిధిలోని జిల్లెడగుంట గ్రామంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెస్ రఘు వాళ్ళ చిన్నాన్న హనుమయ్య( 50) మంగళవారం జిల్లెడగుంట గ్రామంలో గుండెపోటుతో మరణించాడు ఒక్కసారిగా చిన్నాన్న మరణించాడు అని వార్త వినగా జీర్ణించుకోలేక పోయారు ఆయన లేని లోటు తీర్చలేనిది చాలా బాధాకరం అన్నారు అంతిమయాత్రలో హనుమయ్య పాడెను మోసి ఆభగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు.

## సావిత్రి బాయి పూలే రాష్ట్ర స్థాయి మహిళా ప్రతిభ పురస్కారం - 2025 కు గోలివాడ చంద్రకళ ఎంపిక....



రామగుండం / **జనవరి 1(జనం రిపోర్టర్):** స్థానిక రామగుండం కార్పోరేషన్ ఎన్టీపీసీ పట్టణానికి చెందిన గోలివాడ చంద్రకళ గత 25 సంవత్సరాలుగా మహిళా సాధికారత, మహిళా ఆర్థికాభివృద్ధి, మహిళా అభ్యుదయం గురించి చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ. జయంతి ఉత్సవాల నిర్వహణ కమిటీ, శ్రీమతి సావిత్రి బాయి పూలే రాష్ట్ర స్థాయి మహిళా ప్రతిభ పురస్కారం అవార్డుకు ఎంపిక చేయడం జరిగినదని, అవార్డుల కమిటీ చైర్ పర్సన్ బీ.మణి మంజరి తెలియజేయడం జరిగింది. ఈ అవార్డును తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో శుక్రవారం, జనవరి 3వ. తేదీన రవీంద్రభారతి లో అందజేస్తారని తెలియజేశారు. కాగా సావిత్రి బాయి పూలే మహిళ రాష్ట్ర స్థాయి ప్రతిభ పురస్కారానికి ఎంపిక అయిన గోలివాడ చంద్రకళ కు శ్రీ సీతారామ సేవా సమితి మహిళలు కంది సుజాత, మేడగోని స్వప్న,మందల రమాదేవి, గాదం సరిత లక్ష్మి, బిల్లా శ్రీదేవి, సానికొమ్ము రమ, గోలివాడ సరిత, జనగామ రాజేశ్వరి, పిట్టల చంద్రకళ, తదితరులు హర్షం వ్యక్తంచేశారు.

## ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు



రేపల్లె జనవరి 01 జనం రిపోర్టర్: స్థానిక మండలంలోని బొ ధ్రవారిపాలెంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షులు కేసన శంకర్రావు వారి స్వగృహం నందు ఘనంగా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించి కేక్ కట్ చేశారు. 2025వ నూతన సంవత్సరాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ప్రజలకు మంచి పరిపాలన అందిస్తుందని చంద్రబాబు నాయుడు ఆ దిశగా అడుగులు వేస్తారని ఆశిస్తున్నానన్నారు. పవన్ కళ్యాణ్ కూడా నాయకత్వానికి తలమానికంగా ఉంటూ రైతాంగానికి , వ్యాపార వర్గాలకు,ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీ సంఘాలకు, అత్యున్నతమైన సేవలు అందిస్తూ మంచి పరిపాలన సాగిస్తారని కోరుకుంటున్నాను అన్నారు. అదే విధంగా దేశంలో మోడీ ప్రభుత్వం కూడా ప్రజలకు అనేక రకాల సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రపంచ స్థాయిలో భారతదేశాన్ని నిలబెడతారని ఆశిస్తూ ఈ 2025 వ సంవత్సరం ప్రతి ఒక్కరికి మంచి జరగాలని మనసా వాచా కోరుకుంటున్నాను అన్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మంచి ఆతిథ్యాన్ని అందించారు.గ్రామస్తులు బీసీ సంఘ నాయకులు అభిమానులు శంకర్రావు దంపతులకు గజమాల లతో గౌరవ సత్కారాన్ని అందించారు. కార్యక్రమంలో తొట్టెంపూడి బుచ్చి రామకృష్ణ మాజీ ఎంపీపీ, రేపల్లె అంజయ్య, కాగితాల సుబ్బారావు, కేసన సోమయ్య నాగమత్యాలమ్మ సర్పంచ్, చింత సింహ, రత్నబాబు, బొర్రా సురేంద్ర ఎంపీటీసీ, లుక్కా సోమేష్ ,విశ్వనాథపల్లి చిన్నబాబు, సింగోతు మొగ దారయ్య, తదితర నాయకులు గ్రామస్తులు విరివిగా పాల్గొని వారికి కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ మరియు శ్రీ సాయి బాలాజీ స్వీట్స్ షాప్ వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



జనవరి 1 పొదిలి జనం రిపోర్టర్: దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ సాయి బాలాజీ స్వీట్ షాప్ విజయవాడ గారు కొన్ని భోజన కార్యక్రమాలు గతంలో చేయడం జరిగింది వీటిని గుర్తుపెట్టుకుని ఈరోజు కూడా నూతన సంవత్సరం సందర్భంగా నిరుపేదల మధ్యలో జరుపుకోవాలని డిసెంబర్ 31 రాత్రి 12 గంటలకు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి అనంతరం మరుసటి రోజు అనగా జనవరి ఒకటో తారీకు నిరుపేదలకు మంచి భోజనం అందివ్వమని శ్రీ సాయి బాలాజీ స్వీట్ షాప్ వారు ఫౌండర్ కి విజ్ఞప్తి చేయడం జరిగింది. దీనిని పురస్కరించుకొని కేక్ కట్ చేసిన అనంతరం మరుసటి రోజు అనగా ఈరోజు పొదిలి కాలేజీ రోడ్లోని శ్రీపతి నగర్ లో తిరుగుతున్న నిరుపేదలకు మంచి భోజనం ఏర్పాటు చేయడం జరిగింది ఈ భోజనం అందుకున్న నిరుపేదలు శ్రీ సాయి బాలాజీ స్వీట్ షాప్ అధినేత విజయ్ కుమార్ నాన్నగారైన డొంక శ్రీనివాసరావు గారి మరియు వారి అమ్మగారు అయిన డొంక సుశీల అన్నయ్య ధనుంజయ్ తమ్ముడు విజయ్ చెల్లెలు మనసా దుర్గ గారు చల్లగా ఉండాలని దీవించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు మరియు ఆంజనేయులు, రాధా తదితరులు పాల్గొన్నారు

## కామారెడ్డి డిక్లరేషన్ అమలుకై ఏమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో మహాసభ పోస్టర్ విడుదల....



రామగుండం / **జనవరి 1(జనం రిపోర్టర్):** కామారెడ్డి డిక్లరేషన్ అమలుకై ఏమ్మెల్సీ కవితక్క ఆధ్వర్యంలో బీసీల మహాసభ జనవరి 3న. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఇంద్ర పార్క్ లో కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు పరచాలని, స్థానిక సంస్థలలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు సాధనకై, బీసీ మహాసభ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా బీసీ మహాసభ పోస్టర్ను రిలీజ్ చేయడం జరిగింది ఈ సందర్భంగా పాలడుగుల కనకయ్య మాట్లాడుతూ... కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ వెళ్ళినట్లయితే బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, బీసీలుగా మేము ఊరుకునేది లేదు, బీసీలుగా మేము సమగ్ర కులగణన సర్వే ప్రకారం మేము 60% ఉన్నందున మేము స్థానిక సంస్థల్లో అన్యాయానికి గురవుతున్నందున మీరిచ్చినటువంటి హామీని అమలుపరచాలని, బీసీ మహాసభ నిర్వహిస్తున్నాము. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలుపరచలేని పక్షంలో, బీసీ మహాసభ ద్వారా జాగృతమై కాంగ్రెస్ పార్టీ పై బీసీలందరం ఏకమై బీసీ ల యుద్ధం ప్రకటిస్తామని హెచ్చరిస్తూ, ఈ మూడు తారీకు జరిగే హైదరాబాద్ లో ఇంద్ర పార్క్ వద్ద బీసీల మహాసభ జరిగే బీసీలంతా ఐక్యతగా బీసీ నాయకులు రావాలని కోరుకుంటూ, బీసీల మహాసభ విజయవంతం చేయాలని బిసి నాయకులు పాలడుగుల కనకయ్య తెలిపారు.

## సివిల్ సప్లై గోదాం హమాలీల నిరసన సమ్మె

**హామీ ఇచ్చి నేటికీ సంవత్సరం పూర్తి**

**జీ.ఓ ని అమలు చేయడంలో నిర్లక్ష్యం**

**పెంచిన కూలి డబ్బులు చెల్లించని యెడల గోదాములలో పనిచేయబోమని స్పష్టీకరణ**




చొప్పదండి / **జనవరి 1(జనం రిపోర్టర్):** పెంచిన కూలీ డబ్బులు చెల్లించడం లేని పక్షంలో బుధవారం రోజున సి విల్ సప్లై కార్పొరేషన్ గోదాం ఎగుమతి దిగుమతి హమాలీ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న సమ్మెలో భాగంగా చొప్పదండి సివిల్ సప్లై గోదాంలో పని చేసే హమాలీ కార్మికులు కూడా వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలో గల గోదాంల వద్ద సమ్మె నిర్వహించారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం రెండు దఫాలుగా యూనియన్లతో చర్చలు జరి పి కూలీ రేటు రూ. 26కు అదనంగా రూ. 3 పెంచుతూ రూ. 29 కి పెంచుతామని ఆ ఒప్పంద జి.ఒ ను విడుదల చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వ కమిషనర్ను పలుమార్లు కలిసినా ఫలితం లేకపోవడంతో రాష్ట్రంలోని సివిల్సప్లై కార్పొరేషన్ గోదాములలో పనిచేస్తున్న హమాలీలు గత్యంతరం లేని పరిస్థితుల్లో సమ్మె చేయడం జరుగుతుందని,అందుకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని ముందే తెలియజేసినప్పటికి ప్రభుత్వం పట్టించుకోకపోవడం పై నిరాశ చెంది సమ్మె నిర్వహిస్తున్నామని అంతేకాకుండా ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే గోదాములలో పనిచేయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు బాలరాజు,కనుకయ్య,మొండయ్య, లచ్చయ్య,వెంకటయ్య, వెంకటి,గౌరయ్య,తిరుపతి,రవి, మహేష్, రవి,శ్రీనివాస్,హనుమంతులు సమ్మెలో పాల్గొన్నారు.

## కొత్త ఆశలతో నూతన సంవత్సరానికి శుభాకాంక్షలు

చొప్పదండి, జనం రిపోర్టర్, జనవరి 01:

కాలవాహిని అలల వాలున
మరో ఏడాది కనుమరుగయింది
వేదన సంతోషాలను కలగలిపింది
సహన పరీక్షలు జరిపింది
కఠిన సవాళ్లు విసిరింది
అన్నీ తట్టుకుని జ్ఞాపకాలుగా
మలుచుకున్నాం
ఇప్పుడు నూతన సంవత్సరం
పలకరిస్తుంది
కొత్త ఆశలతో ఊరిస్తోంది
మన కలలకు చిరునామాగా నిలవాలి
ఈ నూతన సంవత్సరం
ఆ రైతన్నల మోమున నవ్వులు
వెల్లివిరియాలి
యువతరం ఆకాంక్షలు సహకారం
కావాలి
ప్రగతి కాంతులు ప్రసరించాలి
వసంతోత్సవ అలికిడి నడి రాత్రి
కేరింత
కొంగొత్త ఆకాంక్షల గీతిక
ఆస్వర గీతికను ఆస్వాదిద్దాం
నవ ఉషస్సును స్వాగతిద్దాం
మీ....పోరండ్ల రాజేశం



## గజమాలతో జడ్పిటిసి అనంతరాజు జన్మదిన వేడుకలు



మడకశిర జనవరి 01 జనంరి పోర్టర్: రోళ్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జడ్పిటిసి సభ్యులు అనంతరాజు అభిమానులు ఘనంగా భారీ ఎత్తున గజమాలతో జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమాల్లో మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప పాల్గొని జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.నూతన సంవత్సరం సందర్భంగా మడకశిర నియోజకవర్గ ప్రజలకు,రైతులకు, కార్మికులకు పాత్రికేయ మిత్రులకు అందరికీ, వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు,మడకశిర నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎం తిప్పేస్వామి,మాజీ మంత్రివర్యులు నరసేగౌడ్, మాజీ శాసన సభ్యులువైటీ ప్రభాకర్ రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జ్ ఈరలక్కప్ప, రాష్ట్ర కుంచిటి వక్కలిగా అధ్యక్షులురంగే గౌడ్,రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి,మాజీ వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ నళిని,నూతన సంవత్సరం శు భాకాంక్షలు తెలుపుతూ అదేవిధంగా రొళ్ళ జడ్పిటిసి సభ్యులు అనంతరాజు నూతన సంవత్సర జన్మదిన శు భాకాంక్షలు,అనంతరాజు అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్న వైయస్సార్సీపి ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంజునాథ్,మెలవాయి సర్పంచ్లు రంగనాథ్,శివగంగ,నీలకంఠపురం తిప్పేస్వామి,రొళ్ల కన్వీనర్, నరసింహ రెడ్డి, కాంతరాజు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రేకులకుంట హనుమంతు,యూత్ లీడర్ గౌడనహల్లి నరసింహ, హరే సముద్రం మాజీ ఫీల్డ్ అసిస్టెంట్,లక్ష్మీ నరసప్ప, బుల్లసముద్రం ఓబులేష్,రోళ్ళ మండల స్థానిక నాయకులు రఘు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ని కలిసిన జిల్లా ఎస్సీ సెల్ జమ్మనపల్లి మూర్తి



మడకశిర జనవరి 01 జనంరి పోర్టర్: శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్సీపిజిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసిన సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులుగా జమ్మనపల్లి నరసింహమూర్తి ఇటీవల మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీ సత్యసాయిజిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమించడం జరిగింది ఈసందర్భంగా జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షురాలు ఉషశ్రీ కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో సన్మానించారు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశాం ఈ ఏడాది ప్రజలకు మంచి జరగాలని ఆకాంక్షించారు ఈ సన్మాన కార్యక్రమంలో పరిగి మండల కన్వీనర్ నరసింహ మూర్తి,గౌడనహల్లి సర్పంచ్ హనుమంత గౌడ్, జక్కేపల్లి హరి, చిరంజీవి,నాయకులు చిన్ని నరసాపురం గంగాధర్ ,శ్రీరంగరాజుపల్లి సోమశంకర్ బాబు,రాజు,రాయుడు పాల్గొన్నట్లు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మనపల్లి మూర్తి తెలిపారు

## 300 కోట్లతో రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నాం....

**ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగనివ్వం...**

**అభివృద్ధి చూసి ఓర్వలేక పోతున్నా బీఆర్ఎస్ నేతలు...**

**రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్...**



రామగుండం / **జనవరి 1(జనం రిపోర్టర్):** రామగుండం పారిశ్రామిక ప్రాంతం, నియోజకవర్గాన్ని సుమారు 300 కోట్లతో అభివృద్ధి చేపడుతున్నామని శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. ఈ మేరకు గోదావరిఖనిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... రాష్ట్రంలో ఉన్న ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగనివ్వమని, అందరికీ 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే 25 వేల కోట్లకు పైగా రుణమాఫీ చేశామన్నారు. అలాగే ఓవైపు అభివృద్ధి చేస్తుంటే మరోవైపు ఆరోపణలు చేయడం సరైన విధానం కాదని బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామన్నారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేయడంతో పాటు సన్నాలకు 500 బోనస్ కూడా ఇచ్చామన్నారు. ఇదంతా చేస్తూ ఉంటే సిగ్గు, మానం, బుద్ధి లేకుండా ఉద్యమాలు చేపడతామని బీఆర్ఎస్ నాయకులు అనడం విడ్డూరంగా అనిపిస్తుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన తక్కువ సమయంలోనే, 55 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామని, ప్రతి పనిని పారదర్శకతతో పనిచేస్తున్నామని అన్నారు. దావోసస్ కు వెళ్ళి కోట్ల నిధులు తీసుకువచ్చామన్నారు. విద్యాశాఖ విషయంలో పిల్లలకు 40 శాతం మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచి కొత్త అధ్యయనానికి శ్రీకారం చుట్టామన్నారు. కొత్త బిల్డింగ్ లు, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్, స్పోర్ట్స్ యూనివర్సిటీస్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇచ్చిన హామీల కంటే ఎక్కువగా పనులు చేస్తున్నామన్నారు. ఓవైపు అభివృద్ధి చేస్తుంటే బీఆర్ఎస్ పార్టీ నేతలకు కళ్ళు కనబడడం లేదని, చెవులు వినబడడం లేదా... అని ప్రశ్నించారు. కోల్ బెల్ట్ ప్రాంతాన్ని స్థానిక సంస్థల భాగస్వామ్యంతో మరింత అభివృద్ధి చేస్తున్నామన్నారు. అభివృద్ధి విషయంలో ఆత్రుత పడుతుంటే మరోవైపు బీఆర్ఎస్ పార్టీ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతూ... ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. పారిశ్రామిక అభివృద్ధి విషయంలో కొత్తగా విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్థానికంగా ఉన్న మెడికల్ కాలేజీలో అదనపు కోర్సులు ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా రామగుండంలో త్వరలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కనీస సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. బండల వాగు ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సలహాలతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ ప్రెస్ మీట్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.



## నూతన సంవత్సరంలో ప్రజలందరూ బాగుండాలి

ఎంపీపీ మేడ విజయభాస్కర్ రెడ్డి



నందలూరు, / **జనవరి 1(జనం రిపోర్టర్):** నూతన ఏడాదిలో ప్రజలందరూ బాగుండాలి ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి ఆకాంక్షించారు.బుధవారం చెన్నయ్య గారి పల్లి లోని ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి స్వగృహంలో మండలంలోని వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా శాలువా, పూలమాల, బొకేలతో ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేడా విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మేలు జరగాలని ఈ ఆంగ్ల మాస నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగుని నింపాలని, అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ప్రజానీకం వర్ధిల్లాలని అన్నారు.తన జీవితం ఎప్పుడూ ప్రజాసేవ లోనే అంకితమవుతుందని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి మండల ప్రజలకు ఆంగ్ల మాస నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు కరిముల్లా ఖాన్, వైయస్సార్సీపీ నాయకులు నడివీధి సుధాకర్, సోమిశెట్టి ప్రభాకర్, షావల్లి, అక్కిరెడ్డి మోహన్ రెడ్డి, ఆకేపాటి జగదీశ్వర్ రెడ్డి, హస్తవరం సుబ్బరామిరెడ్డి, బూసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, పెనుబాల నాగసుబ్బయ్య, కాకిచంద్ర, అరిగే నాని, ఎముక దుర్గయ్య, విజయుడు, రమేష్ రెడ్డి, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాశి విశ్వేశ్వర ఆలయ టెంపుల్ లో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్.....





**రామగుండం / జనవరి 1(జనం రిపోర్టర్): నూతన సంవత్సర సందర్భంగా పవర్ హౌస్ కాలనీ కాశి విశ్వేశ్వరా ఆలయం టెంపుల్ లో ప్రత్యేక పూజలు చేసిన రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, రామగుండం నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, కాశీ విశ్వేశ్వర ఆలయం టెంపుల్లో ఆ దేవుని పూజలు చేయడం జరిగింది అన్నారు.**

# ఆత్మగౌరవ పోరాటమే భీమ్ కోరేగాం...

### ఖని, లో గోదావరి నది ఒడ్డున భీమ్ కోరేగాం, స్మారక స్థూపం నిర్మించాలి...



రామగుండం / జనవరి 1(జనం రిపోర్టర్): భారతదేశంలోని అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసమే భీం కోరేగాం యుద్ధం జరిగిందని, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ అన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, దిశ నిర్దేశంలో,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, బుధవారం గోదావరిఖని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి భీమ్ కోరేగాం 207వ. విజయోత్సవ సభ నిర్వహించారు, ఈ సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపల్లిసతీష్ లు, మాట్లాడారు 500 మంది మహర్ సైనికులు, 28,000 మంది పీశ్వా సైనికులను ఓడించి అణగారిన వర్గాలకు విజయం సాధించిన గొప్ప రోజు జనవరి 1 ,1818అని అన్నారు. వారి స్ఫూర్తి ఫలమే నేడు దేశంలో అణగారిన దళిత బహుజన వర్గాలు చైతన్యవంతులయ్యారని గుర్తు చేశారు. భీమ్ కోరేగాం స్ఫూర్తిని తీసుకొని గోదావరిఖని పట్టణంలోని, నది ఒడ్డున స్థూపం నిర్మించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇరుగురాల కిష్టయ్య తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి, జిల్లా కో కన్వీనర్లు, దుబాసి బొందయ్య, పెగడపల్లి నారాయణ, ఎండి నవాబ్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కో కన్వీనర్ పంజా అశోక్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎఐటియుసి అధ్యక్షులు ఎం ఏ కరీం, ప్రధాన కార్యదర్శి శనిగరం చంద్రశేఖర్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఎన్టిపిసి అధ్యక్షులు దొమ్మటి,శేఖర్, అల్లి గంటయ్య, కాసిపేట పోశం, ఇందారపు రవి కొంకటి సిద్ధార్థ, తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మిడి వెంకట్రావు స్వగృహంలో నూతన సంవత్సర వేడుక



ఏలేశ్వరం,జనవరి01, జనం రిపోర్టర్: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏలేశ్వరం నగర పంచాయితీలో షిరిడీ నగర్ లో ఉమ్మిడి వెంకట్రావు స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు ప్రత్తిపాడు మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు వూట వీరబాబు సారధ్యంలో జరిగింది . ఏలేశ్వరం రూరల్ మండల బీజేపీ అధ్యక్షులు నీలి సురేష్ , రౌతులపూడి మండల అధ్యక్షులు లౌద శ్రీను సారధ్యంలో ప్రత్తిపాడు మండల మాజీ మండల అధ్యక్షులు బందారు శ్రీను , రౌతులపూడి మాజీ మండల అధ్యక్షులు కూరాకుల రాజా , మాజీ మండల అధ్యక్షులు వూట శ్రీను , గరిక నాగు ,ప్రత్తిపాడు నియోజకవర్గ 4 మండలాల నుండి బిజెపి పార్టీ శ్రేణులు , నాయకులు తరలి వచ్చి కాకినాడ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు ఉమ్మిడి వెంకట్రావుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపారు



## వైకాపా ఇన్చార్జ్ ఈరలక్కప్పకు శుభాకాంక్షలు తెలిపిన వైకాపా నాయకులు పార్టీ శ్రేణులు



మడకశిర జనవరి 01 జనం రిపోర్టర్: మడకశిర పట్టణంలో రాష్ట్ర కార్యదర్శి వై సి గోవర్ధన్ రెడ్డి నివాసంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు సమావేశం అయ్యారు మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఈరలక్కప్ప మరియు రాష్ట్ర కార్యదర్శి వైసి గోవర్ధన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గం లో ప్రజలందరూ సుఖ సంతోషాలతో నూతన సంవత్సరం బాగుండాలని ఆకాంక్షిస్తూ మరియు రాబోయే రోజుల్లో మడకశిర లో వైఎస్ఆర్సిపి పార్టీ జెండా ఎగరవేయడానికి నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మనపల్లి మూర్తి, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మంజునాథ్,సర్పంచ్లు మందలపల్లి అశ్వత్, రంగనాథ్ మరియు వైకాపా నాయకులు నగేష్ ధనుంజయ్ గోపి సర్పంచులు ఎంపీటీసీలు మాజీ డీలర్లు మాజీ ఫీల్డ్ అసిస్టెంట్లు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా ఆధ్వర్యంలో ఘనంగా న్యూ ఇయర్ వేడుక



ఏలేశ్వరం, జనవరి 01, జనం రిపోర్టర్: కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం నూతన సంవత్సర వేడుకలను ఈరోజు ప్రత్తిపాడులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీమతి వరుపుల సత్య ప్రభ రాజా. నియోజకవర్గం నలుమూలల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రాజన్న అభిమానులు మరియు అధిక సంఖ్యలో ప్రజలు అలాగే మండల, నియోజకవర్గ, జిల్లా అధికారులు, ఉద్యోగులు ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వచ్చిన ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ ఎమ్మెల్యే ప్రతి ఒక్కరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



## గుంటూరు డిఎస్పి లను మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అన్నంగి వేణుగోపాల్



గుంటూరు(జనం రిపోర్టర్): గుంటూరు సౌత్ సబ్ డివిజనల్ డిఎస్పి మల్లికార్జున రావు గారు మరియు గుంటూరు పట్టణ ట్రాఫిక్ డిఎస్పి రమేష్ గారిని కలసిన అన్నంగి వేణుగోపాల్ శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## దక్షిణ కొరియాలో మరింత ముదిరిన రాజకీయ సంక్షోభం..

సియోల్ : దక్షిణ కొరియాలో రాజకీయ సంక్షోభం మరింత ముదిరింది. అభిశంసనకు గురైన దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ సీనియర్ సహాయకులు మూకుమ్మడిగా రాజీనామా చేయనున్నట్లు బుధవారం ప్రకటించారు. యూన్ అభిశంసనపై విచారణను చేపట్టేందుకు కొత్త న్యాయమూర్తులను నియమించడానికి తాత్కాలిక అధ్యక్షుడు చోయ్ సాంగ్ మోక్ ఆమోదించిన మరుసటి రోజు ఈ ప్రకటన వెలువడింది. యూన్ చీఫ్ ఆఫ్ స్టాఫ్, పాలసీ చీఫ్, జాతీయ భద్రతా సలహాదారు, విదేశీ వ్యవహారాలు, భద్రతపై ప్రత్యేక సలహాదారు, అలాగే ఇతర సీనియర్ కార్యదర్శులు రాజీనామా సమర్పించే వారిలో ఉన్నట్లు స్థానిక మీడియా తెలిపింది. అధ్యక్ష కార్యాలయం కూడా ఓ సందేశంలో ఈ విషయాన్ని ధృవీకరించింది. వీరంతా గతంలోనూ రాజీనామాలు సమర్పించారు. కానీ రాష్ట్రపతి లేదా ప్రధాని వారి రాజీనామాలను ఆమోదించలేదు. రాజ్యాంగ న్యాయస్థానానికి ఇద్దరు కొత్త న్యాయమూర్తుల నియామకాన్ని చోయ్ మంగళవారం ఆమోదించారు. తొమ్మిది మంది సభ్యులు కలిగిన కోర్టులో మొత్తం న్యాయమూర్తుల సంఖ్య 8కి చేరింది. యూన్ కేసులో ఏదైనా నిర్ణయం తీసుకోవాలంటే కనీసం ఆరుగురు న్యాయమూర్తుల మద్దతు అవసరం. యూన్ సుక్ యోల్ అరెస్టుకు ఆ దేశ అత్యున్నత న్యాయస్థానం మంగళవారం వారెంట్లు జారీ చేసింది. ఆయన నివాసంలో, కార్యాలయంలో సోదాలు చేపట్టేందుకు కూడా కోర్టు అనుమతించింది. యూన్ పాలక పీపుల్ పవర్ పార్టీ చోరు నిర్ణయాన్ని వ్యతిరేకించింది. ఆయన నిర్ణయం 'పిడివాదం' అని విమర్శించింది. ఎవరితోనూ సంప్రదింపులు జరపలేదని పేర్కొంది.

# ప్రపంచవ్యాప్తంగా న్యూ ఇయర్ సంబరాలు

### నయా సాల్ జోష్
### ముందుందు కిరిబాటీ, చివరగా న్యూ సమోవా
### 2025కు వేడుకగా స్వాగతం పలికిన ప్రజలు



న్యూఢిల్లీ: ఆంగ్ల సంవత్సరాది సర్వత్రా నూతనోత్తేజం నింపింది. వేడుకలు, పార్టీలతో ఉత్సవ వాతావరణం నడుమ ప్రపంచవ్యాప్తంగా ప్రజలు న్యూ ఇయర్‌కు స్వాగతం పలికారు. ఏ దేశంలో చూసినా ప్రఖ్యాత పర్యాటక ప్రాంతాలన్నీ భారీ జనసందోహంతో కిటకిటలాడాయి. వాణిజ్య సముదాయాలు, హోటళ్ల తదితరాలు కళకళలాడాయి. ఎప్పట్లాగే క్రిస్మస్ ఐలాండ్‌గా పేరొందిన కిరిబాటీ రిపబ్లిక్ 2025ను స్వాగతించిన తొలి దేశంగా నిలిచింది. ఎంత ముందుగా అంటే, అమెరికా కాలమానం ప్రకారం డిసెంబర్ 31 ఉదయం ఐదింటికే అక్కడ నూతన సంవత్సర వేడుకలు మొదలైపోయాయి! తర్వాత పావు గంటకే పసిఫిక్ మహాసముద్రానికి దక్షిణాన ఉన్న చాదం ఐలాండ్స్‌లో, ఆ వెంటనే న్యూజిలాండ్‌లో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకున్నాయి. అర్ధరాత్రి క్యాలెండర్ మారి 2024 డిసెంబర్ 31 కాలగర్భంలో కలిసిపోతూనే న్యూజిలాండ్‌లోని ఆక్లండ్ నగరంలో సంబరాలు మిన్నంటాయి. తర్వాత ఆస్ట్రేలియా, జపాన్ తదితర దేశాలూ వేడుకల్లో పాలుపంచుకున్నాయి. ఆస్ట్రేలియాలోని చారిత్రక సిడ్నీ హార్బర్ బ్రిడ్జి బాణసంచా పేలుళ్లు, కళ్లు మిరుమిట్లుగొలిపే లేజర్ షోలతో పట్టపగలును తలపించింది. బ్రెజిల్‌లోని రియోడిజనిరో నగరంలో న్యూ ఇయర్ సంబరాలు మిన్నంటాయి. కోపాచబానా బీచ్ ఏకంగా 12 నిమిషాల పాటు బాణసంచా వెలుగుల్లో తళుకులీనింది. అక్కడి వేడుకల్లో ఏకంగా 20 లక్షల మందికి పైగా పాల్గొన్నారు. న్యూయార్క్‌లోని ప్రఖ్యాత టైమ్స్ స్క్వేర్‌లో వందేళ్ల సంప్రదాయం ప్రకారం బాల్ డ్రాప్ వేడుక జరగనుంది. జోనాస్ బ్రదర్స్, సోఫీ ఎలిస్-బెక్స్టర్, రీటా ఒరా తదితరులు సంగీత ప్రదర్శనలతో అలరించనున్నారు. అమెరికాలోని ఇతర నగరాలూ సంబరాలకు సిద్ధమయ్యాయి. అమెరికన్ సమోవా ప్రజలు ఎప్పట్లాగే అందరికన్నా ఆలస్యంగా న్యూ ఇయర్‌కు స్వాగతం చెప్పనున్నారు. న్యూజిలాండ్‌తో పోలిస్తే ఏకంగా 24 గంటల తర్వాత అక్కడ తేదీ మారుతుంది! యుద్ధాలు, సంక్షోభాలతో సతమతమవుతున్న ఉక్రెయిన్‌తో పాటు పలు పశ్చిమాసియా దేశాల్లో మాత్రం న్యూ ఇయర్ సందడికి బదులు ఎప్పట్లా శ్మశాన నిశ్శబ్దమే తాండవించింది.

### భారత్‌లో సందడి

భారత్‌లో దేశవ్యాప్తంగా న్యూ ఇయర్ వేడుకలు దుమ్మురేపాయి. రాజధాని ఢిల్లీ మొదలుకుని అన్ని ప్రధాన నగరాల్లోనూ పలు కార్యక్రమాలు కన్నులపండువగా జరిగాయి. ప్రజలంతా ఇళ్లను విద్యుద్దీపాలతో అందంగా అలంకరించుకున్నారు. వేడుకగా కొత్త సంవత్సరాన్ని స్వాగతించారు. ఢిల్లీలోని ఇండియా గేట్, కోల్‌కతాలో విక్టోరియా మెమోరియల్, ముంబైలో గేట్‌వే ఆఫ్ ఇండియా, చెన్నై మెరినా బీచ్, బెంగళూరు బ్రిగేడ్ రోడ్ తదితర చోట్ల జనం ఇసుక వేసినా రాలనంతగా కన్పించారు. ఇక గోవాల్లోనైతే కొత్త సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. ఏ నగరంలో చూసినా క్లబ్బులు, పబ్బులు, హోటళ్లు, రెస్టారెంట్లు, మాల్స్, పార్కులు తదితరాలన్నీ కిటకిటలాడాయి. అవాంఛనీయ ఘటనలను నివారించేందుకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మందుబాబులకు ముకుతాడు వేసేందుకు అన్ని నగరాల్లోనూ స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించారు. ప్రముఖ పర్యాటక ప్రాంతాలన్నింటికీ తాకిడి విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా గత 50 ఏళ్లలో ఎన్నడూ లేనంతటి హిమపాతంతో తడిసి ముద్దవుతున్న ఉత్తరాఖండ్, కశ్మీర్ తదితర చోట్లకు జనం పోటెత్తారు. ఉత్తరాఖండ్‌లోని హర్షిల్, దయారా, సంక్రి వంటి మారుమూల ప్రాంతాలకు కూడా దేశం నలుమూలల నుంచీ పర్యాటకులు విరగబడ్డారు. చుట్టూ మంచు నడుమ టెంట్లు, క్యాంపుల్లో బస చేశారు. అర్ధరాత్రి కాగానే న్యూ ఇయర్ సంబరాల్లో మునిగిపోయారు. అక్కడి హోటళ్లు, దాబాలు అత్యంత వినూత్నంగా నూతన సంవత్సర వేడుకలు జరిపి ఆకట్టుకున్నాయి. కుంభమేళా నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో త్రివేణి సంగమంలో కొలువుదీరిన కుంభనగరిలో కూడా న్యూ ఇయర్ వేడుకలు అలరించాయి.

# 'స్లో ట్రావెలింగ్'పేరుతో పర్యాటక ఉద్యమం

- ప్రపంచ పర్యాటకంలో కొత్త ఒరవడి
- ఎక్కువ ప్రాంతాలను చుట్టిరావడంకంటే ఒకే గమ్యస్థానాన్ని సంపూర్ణంగా అన్వేషించేందుకు ఆసక్తి
- ఒత్తిళ్ల నుంచి ఉపశమనం పొందేందుకు స్లో ట్రావెలింగ్ వైపు మొగ్గు
- ప్రకృతి ఒడిలో మమేకమవడంఓ చికిత్సగా అభివర్ణిస్తున్న నిపుణులు
- 2025లో భారత్‌లో 'స్లో ట్రావెల్'లో10 శాతం వృద్ధి రేటు అంచనా

### దేశంలో స్లో ట్రావెలింగ్‌లో అహ్మదాబాద్‌కు అగ్రస్థానం



అమరావతి: ప్రపంచవ్యాప్తంగా పర్యాటక ట్రెండ్ మారుతోంది. ఉరుకుల పరుగుల ప్రయాణాలకు బదులు స్థిర అన్వేషణల వైపు గమ్యం సాగుతోంది. స్థానిక సంస్కృతి, ఆచార వ్యవహారాలను సంపూర్ణంగా అర్థం చేసుకునేలా 'స్లో ట్రావెల్'పేరుతో పర్యాటక ఉద్యమం ఊపందుకుంటోంది. స్లో ట్రావెల్‌లో పర్యాటక ప్రదేశాల పరిమాణం కంటే.. అందులోని నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తున్నారు. గజిబిజి జీవితాలను పూర్తిగా స్విచ్ ఆఫ్ చేసుకుని ప్రకృతి ఒడిలో మునిగిపోయేలా ప్రణాళికలు వేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే 2025 సంవత్సరం 'స్లో ట్రావెల్'ఇయర్‌గా మారుతుందని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

### రైళ్లకు జై కొడుతున్నారు

2024లో 81శాతం మంది విశ్రాంతి కోసం, రోజువారీ ఒత్తిళ్ల నుంచి బయట పడేందుకు స్లో వెకేషన్లకు వెళ్లినట్టు 'ట్రావెల్ అండ్ టూర్ వరల్డ్'పేర్కొంది. ఇందులో మూడొంతుల మంది సాంస్కృతిక, చారిత్రక అన్వేషణ, వారసత్వ ప్రదేశాల సందర్శనలకు విలువ ఇస్తున్నట్టు గుర్తించింది. స్లో ట్రావెల్‌లో భాగంగా అధిక శాతం మంది రైలు ప్రయాణాలకు జైకొడుతున్నట్టు తేలింది. సుదూర గమ్యస్థానాలకు విమాన, కారు ప్రయాణాలకు ఖర్చుతో కూడుకోవడం, ఒక్కోసారి రిమోట్ గమ్యస్థానాలను చేరుకోలేకపోవడంతో రైలు మార్గాలను ఎంచుకుంటున్నారు. ముఖ్యంగా యువత సైక్లింగ్, బైక్ రైడ్‌లలో సోలోగా స్లో ట్రావెల్‌కు వెళ్తున్నారు. ఇటీవల కాలం నదీ అందాలను ఆస్వాదించేందుకు క్రూయిజ్‌ల ప్రయాణాలను ఎంపికలు పెరిగాయి.

### అహ్మదాబాద్.. అగ్రస్థానం

భారతదేశంలో అహ్మదా బాద్ నగరం సుదీర్ఘ సందర్శనలలో పాల్గొనే వారికి అగ్ర ఎంపికగా ఉద్భవించింది. గోవా, అయోధ్య తరువాత ఈ ప్రాంతంలో ఎక్కువగా గడిపేందుకు ప్రసిద్ధి చెందింది. విదేశాలకు వెళ్లే భారతీయ ప్రయాణికులు ముఖ్యంగా ఆసియాలో థాయ్‌లాండ్‌లోని ఖావో లాక్, జపాన్‌లోని టోక్యో, దక్షిణ కొరియాలోని సియో ల్, మలేషియాలోని పెర్హెన్షియన్ దీవులు, వియత్నాంలోని హోచిమిన్ సిటీకి ఎక్కువగా ఆకర్షితులవుతున్నట్టు డిజిటల్ ట్రావెల్ ప్లాట్‌ఫామ్ అగోడా ప్రకటించింది.

### భారత్‌లో 10% వృద్ధి అంచనా

నిత్యం పని జీవితంలో ఒత్తిళ్లు తారస్థాయికి చేరుకోవడంతో సెలవులు తీసుకోవడం గతంతో పోలిస్తే విలువైనది మారింది. ఆఫ్‌బీట్ వెకేషన్లు, కొత్త అన్వేషణల గమ్యస్థానాలకు ప్రయాణించడం మానసిక చికిత్సగా భావిస్తున్నారు. 2025లో అత్యధికులు 'స్లో ట్రావెల్'కు జైకొడుతున్నారు. ఇది 2025లో 10 శాతం వార్షిక వృద్ధి రేటుతో అభివృద్ధి చెందుతుందని ట్రావెల్ కంపెనీలు అంచనా వేస్తున్నాయి. చాలామంది పర్యాటకులు గమ్యస్థానాలను పూర్తిగా అస్వాదించలేకపోతున్నట్టు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకే ఎక్కువ ప్రదేశాలను చుట్టిరావడం కంటే స్థానిక సంస్కృతిలో లీనమవ్వడం, మరింత అర్థవంతంగా ప్రయాణాన్ని మార్చుకోవడమే ప్రధాన ఉద్దేశంగా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రస్తుతం ప్రజలు నిత్యం పిల్లలను పెంచడం, ఆఫీస్ సమావేశాలు, కుటుంబ కార్యక్రమాలంటూ బిజీ షెడ్యూల్‌లో మునిగిపోతున్నారు. ఇలాంటి తరుణంలో మానసిక విశ్రాంతి, ఆహ్లాదాన్ని పొందేందుకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. కొత్త ఆహారాన్ని రుచి చూడటం, కొత్త దృశ్యాలను కళ్లతో బంధిస్తూ విశ్రాంతిని పొందే ప్రదేశాలను కోరుకుంటున్నట్టు ట్రావెల్ సంస్థలు చెబుతున్నాయి.

# ఆహార ద్రవ్యోల్బణం పెరుగుదల



దేశంలో ఆహార పదార్థాల ధరలు తారెత్తిస్తున్నాయని కేంద్ర గణాంకశాఖ తాజాగా విడుదల చేసిన 'కుటుంబ వినియోగ వ్యయం-2023-24' నివేదిక స్పష్టం చేసింది. కొత్త గృహ వినియోగ సర్వే డేటా అంతకు ముందు సంవత్సరం కంటే ఆహార పదార్థాలపై వ్యయం పెరిగిందని వెల్లడించింది. ఈ సర్వే గతేడాదికి సంబంధించినది. ఈ సంవత్సరం డేటా కనుక వస్తే ధరల వికటాట్టహాసం మరింత ఆవిష్కృతం అవుతుంది. 2023-24లో కుటుంబ నెలవారీ ఖర్చుల్లో గ్రామీణులు ఆహారం కోసం చేసిన ఖర్చు 47.04 శాతం కాగా అంతకు ముందు సంవత్సరం ఆ వ్యయం 46.40 శాతంగా ఉంది. నిరుడు పట్టణ వాసుల్లో ఆహారం కోసం చేసిన ఖర్చు 39.68 శాతం కాగా మునుపటి ఏడాది అది 39.17 శాతం. కుటుంబాల ఆహార ఖర్చు అంతకంతకూ పెరగడమంటే దానర్థం నిత్యావసరాలైన బియ్యం, ఉప్పు, పప్పు, చక్కెర, వంట నూనె, కూరగాయల ధరలు పెరుగుతున్నాయనే. ధరల పెరుగుదల ఆహార ద్రవ్యోల్బణం పెరుగుదల తీవ్రతను సూచిస్తోంది. ఆహారంపై ఖర్చు గడచిన పన్నెండేళ్లల్లో, సంవత్సర సంవత్సరానికీ పెరుగుదల రేటు అంత పెద్దది కానప్పటికీ, మునుపటి సంవత్సరంనాటి ద్రవ్యోల్బణం పెరుగుదల రేటుతో పోల్చితే గృహ వినియోగ అంశాలను ప్రభావితం చేశాయని నివేదిక తెలుపుతోంది. ఏ గణాంకాలను ఏ రకంగా విశ్లేషించినా వాస్తవంలో జనసామాన్యానికి ధరలు మంట పుట్టిస్తున్నాయని, వారు ఆహారం కోసం చేసే ఖర్చు పెరుగుతోందన్నది వాస్తవ చిత్రం. ద్రవ్యోల్బణాన్ని అదుపులోనే ఉంచామని చెబుతున్న మోడీ ప్రభుత్వం ఆహార ద్రవ్యోల్బణం పెరుగుదలపై నాలుక మడత పెడుతోంది. మరో వైపు నిత్యావసరాల ధరల అదుపునకు ఆహార పదార్థాల నిల్వలపై పరిమితులు, ఎగుమతులపై నిషేధం, ఎక్స్‌పోర్టులపై సుంకాల పెంపు వంటి కాయకల్ప చర్యలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తోంది. ఆ చర్యలు ధరల పెరుగుదలను స్వల్పంగా కూడా కట్టడి చేయలేకపోతున్నాయని పూట గడవటం కష్టంగా పరిణమించిన ప్రజల దైనందన జీవనం తెలియజేస్తోంది. ఆహార ద్రవ్యోల్బణం పెరగడానికి మరొక ముఖ్య కారణం వ్యవసాయ సంక్షోభం, వాతావరణ మార్పులు. ప్రభుత్వ విధానాలు వ్యవసాయ రంగాన్ని బలిపీఠం మీదికి ఎక్కించగా, కరువులు, తుపాన్లు, ఇతర విపత్తులు సాగును ఛిన్నాభిన్నం చేస్తున్నాయి. పోషకాహార లోపం వలన చిన్నారుల్లో, మహిళల్లో ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలు రోజూ చర్చించుకుంటున్నవే. ప్రపంచ ఆకలి సూచిలో భారత దేశం స్థానం ఎక్కడో చిట్ట చివరన కునారిల్లుతోంది. కొన్నేళ్లుగా మన స్థానంలో ఎలాంటి మార్పు లేదు. 2030 నాటికి ఆకలి లేని ప్రపంచాన్ని సాధించాలని ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన లక్ష్యం సమీప భవిష్యత్తులో నెరవేరే జాడ కనిపించట్లేదు. ఈ పరిస్థితుల్లో ఆహార వస్తువుల ధరల పెరుగుదల, ప్రమాదకర స్థాయికి ఆహార ద్రవ్యోల్బణం ప్రజలను ఇంకా ఆహారాన్ని దూరం చేస్తుంది. అధిక ఆహార ద్రవ్యోల్బణం అధిక రిటైల్ ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వడ్డీ రేట్లు తగ్గించకుండా అడ్డుకునేలా చేస్తుంది. వడ్డీ రేట్ల తగ్గింపునకు ఆహార ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకోరాదన్న డిమాండ్ ప్రముఖంగా ముందుకొస్తోంది. ప్రస్తుతానికి దానిపై ఆర్‌బిఐ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కానీ భవిష్యత్తులో ఆ దిశగా ఆర్‌బిఐ అడుగులు పడవచ్చన్నది ఆర్థిక విశ్లేషకుల అభిప్రాయం. ప్రాతిపదిక సంవత్సరాలను మార్చినా, మరే జిమ్మిక్కు చేసినా ద్రవ్యోల్బణం తగ్గినట్టు చూపించవచ్చునేమో కానీ ఆహార ద్రవ్యోల్బణం సవాల్ అలాగే ఉంటుంది. నయా-ఉదారవాద విధానాలే అందుకు కారణం. ప్రభుత్వ ఖర్చు పెరిగితే ప్రజల ఉపాధి, ఆదాయాలు, సంక్షేమం మెరుగవుతాయి. ఆ ప్రభావం ద్రవ్యోల్బణాన్ని, ఆహార ద్రవ్యోల్బణం తగ్గించవచ్చునేమో కానీ నయా-ఉదారవాద విధానాలను విడనాడటం కాదు, వాటిని మరింత వేగంగా అమలు చేయసిద్ధమైంది కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వం. కాబట్టి ప్రజలు ధరల పెరుగుదలను, ఆ విధానాలను వ్యతిరేకించడమే మార్గం.

# స్పోర్ట్స్ న్యూస్



## సిగ్గుపడాలి!.. టీమిండియాకు ఇలాంటి ఆటగాడు అవసరమా?: ఇర్ఫాన్ పఠాన్

టీమిండియా స్టార్ విరాట్ కోహ్లి ని ఉద్దేశించి భారత మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ ఘాటు విమర్శలు చేశాడు. గత ఐదేళ్లుగా టెస్టుల్లో ఈ ఢిల్లీ బ్యాటర్ పూర్తిగా నిరాశపరుస్తున్నాడని.. అతడికి బదులు యువ ఆటగాడిని జట్టులోకి తీసుకున్నా బాగుండేదని పేర్కొన్నాడు. కోహ్లి సగటున సాధిస్తున్న పరుగులు చూస్తుంటే.. ఇప్పుడిప్పుడే జట్టులోకి వచ్చిన యంగ్ ప్లేయర్లను తలపిస్తున్నాడని విమర్శించాడు.

ఆ సెంచరీ మినహా..

శతకాల వీరుడు, రికార్డుల రారాజు విరాట్ కోహ్లి గత కొన్నేళ్లుగా టెస్టుల్లో స్థాయికి తగ్గట్లు రాణించలేకపోతున్నాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియాతో బోర్డర్- గావస్కర్ ట్రోఫీతో బిజీగా ఉన్న కోహ్లి.. పెర్త్ టెస్టులో శతకం మినహా మిగిలిన మూడు టెస్టుల్లో విఫలమయ్యాడు. కంగారూ గడ్డపై గొప్ప చరిత్ర ఉన్న ఈ రన్‌మెషీన్ ఈసారి మాత్రం పూర్తిగా తేలిపోతున్నాడు. ఇప్పటి వరకు ఆసీస్‌తో జరిగిన నాలుగు టెస్టుల్లో కోహ్లి వరుసగా 5, 100(నాటౌట్), 7, 11, 3, 36, 5 పరుగులు చేశాడు. ఇక ఆసీస్‌తో సిరీస్‌లో భారత్ 1-2తో వెనుకబడటంతో.. కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి జట్టుకు భారంగా మారాడనే విమర్శలు ఎదుర్కొంటున్నాడు కోహ్లి.

భారత క్రికెట్‌కు ఇలాంటి ఆటగాడు అవసరమా?

ఈ నేపథ్యంలో మాజీ ఆల్‌రౌండర్, కామెంటేటర్ ఇర్ఫాన్ పఠాన్ మాట్లాడుతూ.. "ఇప్పటికి ఐదేళ్లు గడిచాయి. ఇలాంటి గొప్ప ఆటగాడి సగటు మరీ 28కి పడిపోతే ఎలా?.. భారత క్రికెట్‌కు ఇలాంటి ఆటగాడు తగునా?

ఆ గణాంకాలు చూసి నిజంగా సిగ్గుపడాల్సిందే

తమ అత్యుత్తమ ఆటగాడి బ్యాటింగ్ సగటు 28కి దగ్గరగా ఉండటం సబబేనా?.. కచ్చితంగా కానేకాదు. జట్టుకు ఇంతకంటే గొప్పగా ఆడే బ్యాటర్ అవసరం ఉంది. అక్టోబరు 2024 నుంచి అతడి బ్యాటింగ్ సగటు మరీ 21గా ఉంది. టీమిండియాకు ఇలాంటి వాళ్లు అవసరం లేదు. యువ ఆటగాడు కూడా సగటున 21 పరుగులు చేయగలడు. విరాట్ నుంచి మనం కోరుకునేది ఇది కాదు కదా!.. ఓ ఆటగాడి కెరీర్‌లో సగటు 50 కంటే తక్కువగా ఉందంటే.. ఆ గణాంకాలు చూసి నిజంగా సిగ్గుపడాల్సిందే" అని ఇర్ఫాన్ పఠాన్ పేర్కొన్నాడు.

పదే పదే అదే తప్పు.. తెలివైన వారు అలా చేయరు!

కాగా 2020 నుంచి 2024 వరకు కోహ్లి 38 టెస్టుల్లో కలిపి సగటున 31.32తో 2005 పరుగులు మాత్రమే చేశాడు. గత ఏడు టెస్టుల్లో కోహ్లి మరీ దారుణంగా 260 పరుగులకే పరిమితమయ్యాడు. సగటు 21.67. ఇక ఆసీస్‌తో టెస్టుల్లో ఒకే తరహాలో కోహ్లి అవుట్ కావడం పట్ల కూడా ఇర్ఫాన్ పఠాన్ విమర్శలు చేశాడు. ఆఫ్ స్టంప్ దిశగా వెళ్తున్న బంతుల్ని ఆడే క్రమంలో ఓసారి విఫలమైనా.. పదే పదే అదే తప్పు పునరావృతం చేశాడని పఠాన్ విమర్శించాడు. తెలివైన ఆటగాళ్లు ఇలా ఒకే రకమైన తప్పులు చేయరంటూ పరోక్షంగా కోహ్లికి చురకలు అంటించాడు. కాగా ఆసీస్- భారత్ మధ్య సిడ్నీలో ఐదో టెస్టు(జనవరి 3-7) జరుగనుంది.

రోహిత్ పరిస్థితి మరీ దారుణం

ఈ మ్యాచ్‌లో రాణిస్తేనే కోహ్లి టెస్టు భవితవ్యం బాగుంటుంది. లేదంటే.. రిటైర్మెంట్ ప్రకటించి.. యువ ఆటగాళ్లకు న్యాయం చేయాలనే డిమాండ్లు మరింత ఎక్కువవుతాయి. కోహ్లి పరిస్థితి ఇలా ఉంటే.. రోహిత్ శర్మ మరీ దారుణంగా ఆడుతూ.. పెద్ద ఎత్తున విమర్శల పాలవుతున్నాడు. వెంటనే అతడు టెస్టులకు గుడ్‌బై చెప్పాలంటూ సూచనలు, సలహాలు ఎక్కువయ్యాయి.

## చరిత్ర సృష్టించిన ముంబై యువ సంచలనం.. యశస్వి జైస్వాల్ వరల్డ్ రికార్డు బద్దలు

ముంబై యువ సంచలనం ఆయుశ్ మాత్రే సరికొత్త రికార్డు నెలకొల్పాడు. విజయ్ హజారే ట్రోఫీ 2024-25లో భాగంగా నాగాలాండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో మాత్రే (181) భారీ సెంచరీతో మెరిశాడు. 17 ఏళ్ల 168 రోజుల వయసులో మాత్రే ఈ భారీ సెంచరీ చేశాడు.

లిస్ట్-ఏ క్రికెట్‌లో (50 ఓవర్ల ఫార్మాట్) ఇంత చిన్న వయసులో 150 ప్లస్ స్కోర్ ఎవరూ చేయలేదు. ఇదో వరల్డ్ రికార్డు. గతంలో ఈ రికార్డు టీమిండియా స్టార్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ పేరిట ఉండేది. యశస్వి కూడా ముంబై తరఫున ఆడుతూ 17 ఏళ్ల 291 రోజుల వయసులో 150 ప్లస్ స్కోర్ చేశాడు.

లిస్ట్-ఏ క్రికెట్‌లో అత్యంత చిన్న వయసులో 150 ప్లస్ చేసిన ఆటగాళ్లు

ఆయుశ్ మాత్రే 17 ఏళ్ల 168 రోజులు

యశస్వి జైస్వాల్ 17 ఏళ్ల 291 రోజులు

రాబిన్ ఉతప్ప 19 ఏళ్ల 63 రోజులు

టామ్ ప్రెస్ట్ 19 ఏళ్ల 136 రోజులు

మాత్రే ఇన్నింగ్స్ విషయానికొస్తే.. నాగాలాండ్‌తో మ్యాచ్‌లో మాత్రే 117 బంతుల్లో 15 ఫోర్లు, 11 సిక్సర్ల సాయంతో 181 పరుగులు చేశాడు. విజయ్ హజారే ట్రోఫీలో ముంబై తరఫున ఇది ఐదో అత్యధిక స్కోర్. ఈ మ్యాచ్‌లో మాత్రే.. అంగ్‌క్రిశ్ రఘువంశీతో (56) కలిసి తొలి వికెట్‌కు 156 పరుగులు జోడించాడు. ఇన్నింగ్స్ ఆఖర్లో కెప్టెన్ శార్దూల్ ఠాకూర్ సునామీ ఇన్నింగ్స్ (28 బంతుల్లో 73 నాటౌట్‌బీ 2 ఫోర్లు, 8 సిక్సర్లు) ఆడటంతో ముంబై భారీ స్కోర్ చేసింది. శార్దూల్ సిక్సర్ల సునామీ ధాటికి ముంబై నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 403 పరుగుల భారీ స్కోర్ చేసింది. ముంబై ఇన్నింగ్స్‌లో బిస్త 2, సిద్దేశ్ లాడ్ 39, సుయాంశ్ షేడ్గే 5, ప్రసాద్ పవార్ 38, అంకోలేకర్ 0, హిమాన్షు సింగ్ (5) పరుగులు చేశారు. నాగాలాండ్ బౌలర్లలో దిప్ బోరా మూడు వికెట్లు పడగొట్టగా.. నగాహెూ చిషి 2, ఇమ్లివాటి లెమ్టూర్, జే సుచిత్ తలో వికెట్ దక్కించుకున్నారు.అనంతరం కష్ట సాధ్యమైన లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన నాగాలాండ్ 14 ఓవర్లు పూర్తయ్యే సరికి 42 పరుగులు మాత్రమే చేసి సగం వికెట్లు కోల్పోయింది. బ్యాట్‌తో మెరిసిన శార్దూల్ ఠాకూర్ (4-1-12-2) బంతితోనూ సత్తా చాటాడు. రాయ్‌స్టన్ డయాస్ రెండు, సుయాన్ష్ షేడ్గే ఓ వికెట్ దక్కించుకున్నారు. నాగాలాండ్ ఇన్నింగ్స్‌లో దేగా నిశ్చల్ (5), హేమ్ చెత్రి (2), యుగంధర్ సింగ్ (0), కెప్టెన్ రాంగ్‌సెన్ జొనాథన్ (0), చేతన్ బిస్త్ (0) ఔట్ కాగా.. రుపేరో (22), జే సుచిత్ (9) క్రీజ్‌లో ఉన్నారు. ఈ మ్యాచ్‌లో నాగాలాండ్ గెలవాలంటే 36 ఓవర్లలో 362 పరుగులు చేయాలి. చేతిలో ఐదు వికెట్లు మాత్రమే ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో ముంబై ఆటగాళ్లు, టీమిండియా స్టార్ ప్లేయర్లు శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్ యాదవ్, శివమ్ దూబే ఆడటం లేదు. ప్రత్యర్థి చిన్న జట్టు కావడంతో ముంబై మేనేజ్‌మెంట్ పై ముగ్గురికి విశ్రాంతినిచ్చింది. శ్రేయస్ అయ్యర్ స్థానంలో శార్దూల్ ఠాకూర్ ముంబై కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు.





## శార్దూల్ ఠాకూర్ ఊచకోత.. 28 బంతుల్లో 8 సిక్సర్ల సాయంతో..!

విజయ్ హజారే ట్రోఫీ 2024-25లో ముంబై ఆటగాడు శార్దూల్ ఠాకూర్ (%హాష్ఘుతీఎబశ్రీ ఎష్ఘుఎబతీ%) విశ్వరూపం? ప్రదర్శించాడు. నాగాలాండ్‌తో ఇవాళ (డిసెంబర్ 31) జరుగుతున్న మ్యాచ్‌లో శార్దూల్ బ్యాట్‌తో చెలరేగిపోయాడు. 28 బంతుల్లో రెండు ఫోర్లు, ఎనిమిది సిక్సర్ల సాయంతో 73 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. సిక్సర్ల సునామీ సృష్టించిన శార్దూల్ 260.71 స్ట్రయిక్‌రేట్‌తో పరుగులు సాధించాడు. శార్దూల్ సుడిగాలి ఇన్నింగ్స్ కారణంగా నాగాలాండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ముంబై అతి భారీ స్కోర్ చేసింది. ఆ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 403 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడిన ముంబై ప్రత్యర్థి ఆహ్వానం మేరకు తొలుత బ్యాటింగ్ చేసింది.

### ఆయుశ్ మాత్రే రికార్డు శతకం

ఈ మ్యాచ్‌లో ముంబై యువ సంచలనం ఆయుశ్ మాత్రే సరికొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఈ మ్యాచ్‌లో మాత్రే (181) భారీ సెంచరీతో మెరిశాడు. 17 ఏళ్ల 168 రోజుల వయసులో మాత్రే ఈ సెంచరీ చేశాడు. లిస్ట్-ఏ క్రికెట్‌లో (50 ఓవర్ల ఫార్మాట్) ఇంత చిన్న వయసులో 150 ప్లస్ స్కోర్ ఎవరూ చేయలేదు. ఇదో వరల్డ్ రికార్డు. గతంలో ఈ రికార్డు టీమిండియా స్టార్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ పేరిట ఉండేది. యశస్వి కూడా ముంబై తరఫున ఆడుతూ 17 ఏళ్ల 291 రోజుల వయసులో 150 ప్లస్ స్కోర్ చేశాడు. ఈ మ్యాచ్‌లో మాత్రే 117 బంతుల్లో 15 ఫోర్లు, 11 సిక్సర్ల సాయంతో 181 పరుగులు చేశాడు. విజయ్ హజారే ట్రోఫీలో ముంబై తరఫున ఇది ఐదో అత్యధిక స్కోర్.

### భారీ భాగస్వామ్యం

ఈ మ్యాచ్‌లో మాత్రే.. అంగ్‌క్రిశ్ రఘువంశీతో (56) కలిసి తొలి వికెట్‌కు 156 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. అనంతరం మాత్రే.. సిద్దేశ్ లాడ్‌తో కలిసి మూడో వికెట్‌కు 96 పరుగులు జోడించాడు. డబుల్ సెంచరీకి చేరువైన మాత్రే మూడో వికెట్‌గా వెనుదిరిగాడు.

### మాత్రే, శార్దూల్ మినహా చెప్పుకోదగ్గ స్కోర్లేమీ లేవు

ముంబై ఇన్నింగ్స్‌లో మాత్రే, శార్దూల్ ఠాకూర్ మినహా చెప్పుకోదగ్గ స్కోర్లేమీ లేవు. బిస్త 2, సిద్దేశ్ లాడ్ 39, సుయాంశ్ షేడ్గే 5, ప్రసాద్ పవార్ 38, అంకోలేకర్ 0, హిమాన్షు సింగ్ (5) పరుగులు చేశారు. నాగాలాండ్ బౌలర్లలో దిప్ బోరా మూడు వికెట్లు పడగొట్టగా.. నగాహెూ చిషి 2, ఇమ్లివాటి లెమ్టూర్, జే సుచిత్ తలో వికెట్ దక్కించుకున్నారు.

### 23 పరుగులకే సగం వికెట్లు కోల్పోయిన నాగాలాండ్

404 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన నాగాలాండ్ 23 పరుగులకే సగం వికెట్లు కోల్పోయి ఓటమిని ఖరారు చేసుకుంది. ఏదో అద్భుతం జరిగేతే తప్ప ఈ మ్యాచ్‌లో నాగాలాండ్ గెలవలేదు. 36.4 ఓవర్ల అనంతరం నాగాలాండ్ స్కోర్ 115/6గా ఉంది. జగదీష సుచిత (46), లెమ్టూర్ (2) క్రీజ్‌లో ఉన్నారు. ఓపెనర్ రుపేరో (53) అర్ధ సెంచరీతో రాణించాడు. ఈ మ్యాచ్‌లో నాగలాండ్ గెలవాలంటే 80 బంతుల్లో 289 పరుగులు చేయాలి. చేతిలో నాలుగు వికెట్లు ఉన్నాయి.

### బంతితోనూ రాణించిన శార్దూల్

**బ్యాట్‌తో మెరుపు ఇన్నింగ్స్ ఆడిన శార్దూల్ ఈ మ్యాచ్‌లో బంతితోనూ రాణించాడు. బౌలింగ్ అటాక్‌ను మొదలుపెట్టిన శార్దూల్ నాలుగు ఓవర్లలో 12 పరుగులిచ్చి రెండు వికెట్లు తీశాడు. ఇందులో ఓ మొయిడిన్ ఓవర్ ఉంది.**

### స్టార్లకు విశ్రాంతి

ఈ మ్యాచ్‌లో ముంబై యాజమాన్యం స్టార్ ఆటగాళ్లకు విశ్రాంతినిచ్చింది. ప్రత్యర్థి చిన్న జట్టు కావడంతో ఈ మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్ యాదవ్, శివమ్ దూబే ఆడటం లేదు. శ్రేయస్ అయ్యర్ స్థానంలో శార్దూల్ ఠాకూర్ ముంబై కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు.

## అత్యుత్తమ టెస్టు జట్టు కెప్టెన్‌గా బుమ్రా.. భారత్ నుంచి మరొకరికి చోటు

క్రికెట్ ఆస్ట్రేలియా 2024 ఏడాదికి గానూ అత్యుత్తమ టెస్టు క్రికెట్ జట్టు( %జతీఅఎెవ్ ూబర్తీఘశ్రీఋ%'%o ుబర్ ఘుఎ శీట% 2024)ను ప్రకటించింది. ఈ టీమ్‌కు టీమిండియా పేస్ దళ నాయకుడు జస్‌ప్రీత్ బుమ్రా(%ఖీుంజాతీత్ దీబఎత్తీఘప్ర%)ను కెప్టెన్‌గా ఎంచుకున్న క్రికెట్ ఆస్ట్రేలియా(సీఏ).. కేవలం ఇద్దరు ఆస్ట్రేలియా ఆటగాళ్లకు మాత్రమే చోటిచ్చింది.

భారత్ నుంచి మరొకరికి చోటు

కాగా 2024లో టెస్టుల్లో సూపర్ ఫామ్‌లో ఉన్న పదకొండు మంది ఆటగాళ్ల పేర్లతో సీఏ ఈ జాబితాను మంగళవారం విడుదల చేసింది. ఈ జట్టుకు ఓపెనర్లుగా టీమిండియా యువ సంచలనం యశస్వి జైస్వాల్(%ఖుంష్ఘుంజఙ ఖీుఅంఘుశ్రీ%)- ఇంగ్లండ్ స్టార్ బెన్ డకెట్ ఉండగా.. జో రూట్(%జీశీవ =శీశీ%) వన్‌డౌన్ బ్యాటర్‌గా ఎంపికయ్యాడు.

లంక ఆటగాడికి స్థానం

ఇక నాలుగో స్థానంలో న్యూజిలాండ్ స్టార్ రచిన్ రవీంద్ర.. వరుసగా ఆ తర్వాతి స్థానాల్లో ఇంగ్లండ్ యువ తార హ్యారీ బ్రూక్, శ్రీలంక క్రికెటర్ కమిందు మెండిస్ చోటు దక్కించుకున్నారు. ఇక వికెట్ కీపర్ కోటాలో ఆస్ట్రేలియాకు చెందిన అలెక్స్ క్యారీ స్థానం సంపాదించగా.. ఫాస్ట్ బౌలర్ల విభాగంలో న్యూజిలాండ్ పేసర్ మ్యాట్ హెన్రీ, భారత స్టార్ బుమ్రా, ఆస్ట్రేలియా బౌలర్ జోష్ హాజిల్‌వుడ్ ఎంపికయ్యారు. ఏకైక స్పిన్నర్‌గా కేశవ్ మహరాజ్ ఈ జట్టులో స్థానం దక్కించుకున్నాడు.



క్రికెట్ ఆస్ట్రేలియా 2024కు గానూ ఎంచుకున్న అత్యుత్తమ టెస్టు జట్టు

యశస్వి జైస్వాల్(భారత్), బెన్ డకెట్(ఇంగ్లండ్), జో రూట్(ఇంగ్లండ్), రచిన్ రవీంద్ర(న్యూజిలాండ్), హ్యారీ బ్రూక్ (ఇంగ్లండ్), కమిందు మెండిస్(శ్రీలంక), అలెక్స్ క్యారీ(ఆస్ట్రేలియా), మ్యాచ్ హెన్రీ(న్యూజిలాండ్), జస్‌ప్రీత్ బుమ్రా(కెప్టెన్- భారత్), జోష్ హాజిల్‌వుడ్(ఆస్ట్రేలియా), కేశవ్ మహరాజ్(సౌతాఫ్రికా).

2024లో ఈ ఆటగాళ్ల ప్రదర్శన ఎలా ఉందంటే?

యశస్వి జైస్వాల్

ఈ ఏడాదిలో 15 టెస్టులాడి 1478 పరుగులు చేశాడు. ఇందులో మూడు శతకాలు ఉన?ఆయి. అత్యధిక స్కోరు 214

బెన్ డకెట్

బెన్ డకెట్ 2024లో 17 టెస్టు మ్యాచ్‌లు ఆడి 1149 రన్స్ సాధించాడు. ఇందులో రెండు సెంచరీలు ఉండగా.. అత్యధిక స్కోరు 153.

జో రూట్

ఇంగ్లండ్ వెటరన్ స్టార్ జో రూట్ ఈ సంవత్సరం 17 టెస్టుల్లో ఆడి 1556 పరుగులు చేశాడు. ఇందులో ఏకంగా ఆరు శతకాలు, ఓ డబుల్ సెంచరీ ఉన్నాయి. హయ్యస్ట్ స్కోరు 262.

రచిన్ రవీంద్ర

కివీస్ యువ సంచలనం రచిన్ రవీంద్ర ఈ ఏడాది 12 టెస్టు మ్యాచ్‌లలో కలిపి.. 984 రన్స్ చేశాడు. అత్యధిక స్కోరు: 249.

హ్యారీ బ్రూక్

ఇంగ్లండ్ యువ బ్యాటర్ హ్యారీ బ్రూక్ 2024లో 12 టెస్టుల్లో కలిపి 1100 పరుగులు సాధించాడు. ఇందులో నాలుగు శతకాలతో పాటు.. ఓ ట్రిపుల్ సెంచరీ కూడా ఉంది. అత్యధిక స్కోరు 317.

కమిందు మెండిస్

శ్రీలంక తరఫున ఈ ఏడాది అద్భుత ఫామ్ కనబరిచిన కమిందు మెండిస్ 9 టెస్టులు ఆడి.. 1049 రన్స్ చేశాడు. ఇందులో ఐదు శతకాలు ఉండగా.. హయ్యస్ట్ స్కోరు: 182.

అలెక్స్ క్యారీ

ఆస్ట్రేలియా వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ 2024లో తొమ్మిది టెస్టులు ఆడాడు. 42 డిస్మిసల్స్‌లో భాగం కావడంతో పాటు.. నాలుగు స్టంపౌట్లు చేశాడు. అదే విధంగా.. మూడు అర్ధ శతకాల సాయంతో 440 పరుగులు సాధించాడు. అత్యధిక స్కోరు 98.

మ్యాట్ హెన్రీ

కివీస్ పేసర్ మ్యాచ్ హెన్రీ ఈ ఏడాది తొమ్మిది టెస్టులాడి 48 వికెట్లు కూల్చాడు. అత్యుత్తమ గణాంకాలు 7-67.

జస్‌ప్రీత్ బుమ్రా

టీమిండియా వైస్ కెప్టెన్ 2024లో పదమూడు టెస్టు మ్యాచ్‌లు ఆడి ఏకంగా 71 వికెట్లు కూల్చాడు. అత్యుత్తమ గణాంకాలు 6-45. భారత్ తరఫున అత్యంత వేగంగా 200 టెస్టు వికెట్ల క్లబ్‌లో చేరిన ఫాస్ట్‌బౌలర్‌గా సరికొత్త చరిత్ర సృష్టించాడు. బోర్డర్- గావస్కర్ ట్రోఫీ 2024-25లో భాగంగా ఆసీస్‌తో తొలి టెస్టుకు సారథ్యం వహించి.. భారత్‌ను 275 పరుగుల తేడాతో గెలిపించాడు.

జోష్ హాజిల్‌వుడ్

ఆసీస్ పేసర్ జోష్ హాజిల్‌వుడ్ ఈ సంవత్సరం 15 టెస్టు మ్యాచ్‌లలో కలిపి 35 వికెట్లు పడగొట్టాడు. అత్యుత్తమ గణాంకాలు 5-31.

కేశవ్ మహరాజ్

సౌతాఫ్రికా స్పిన్నర్ కేశవ్ మహరాజ్ ఈ ఏడాది 15 టెస్టుల్లో పాల్గొని 35 వికెట్లు తీశాడు. అత్యుత్తమ గణాంకాలు 5-59. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2023-25 సీజన్‌లో సౌతాఫ్రికా ఫైనల్ చేరడంలో కీలక పాత్ర పోషించాడు.



# తంగం చూపుల్లో తడిసి ముద్దయ్యేలా..!



శ్రీదేవి తనయురాలు తెరంగేట్రం అనగానే అటు బాలీవుడ్ లోనే కాదు సౌత్ లో కూడా ఆమె గురించి డిస్కషన్స్ పెట్టారు. 2018 లో దడక్ తో ఎంట్రీ ఇచ్చిన జాన్వి కపూర్ ఒక్కో సినిమా చేస్తూ ప్రేక్షకులకు దగ్గరవుతూ వచ్చింది. ఇక సౌత్ లో ఆమెకు ఉన్న క్రేజ్ చూసి ఎన్టీఆర్ దేవర సినిమాకు ఓకే చెప్పింది. తెలుగు తెర మీద జాన్వి అందాల ప్రదర్శన దేవర్ 1కు కలిసి వచ్చిందని చెప్పొచ్చు. ఇక దేవర 1 తర్వాత వెంటనే చరణ్ తో కూడా లక్కీ ఛాన్స్ పట్టేసింది. చరణ్ బుచ్చి బాబు కాంబో సినిమాలో జాన్వి కథానాయికగా నటిస్తుంది. వీటితో పాటు బాలీవుడ్ సినిమాలు కూడా చేస్తుంది. ఐతే దేవర తో సౌత్ ఆడియన్స్ ముఖ్యంగా తెలుగు ప్రేక్షకుల ప్రేమను రుచి చూసిన జాన్వి కపూర్ ఇక్కడే వరుస సినిమాలు చేయాలని చూస్తుంది. ఐతే సినిమాలతోనే కాదు తన ఫోటో షూట్స్ తో కూడా జాన్వి కపూర్ ఆడియన్స్ ని మెప్పిస్తుంది. చూపు తిప్పుకోలేని విధంగా జాన్వి అందాల జాతర తన ఫాలోవర్స్ కు స్పెషల్ ట్రీట్ అందిస్తుంది. లేటెస్ట్ గా అమ్మడు మరో క్రేజీ ఫోటో షూట్ తో జాన్వి అదరగొట్టేస్తుంది. లైట్ కలర్ డ్రస్ తో లూజ్ హెయిర్ వేసుకుని అలా తన ఓర చూపులతో మత్తుజల్లేస్తుంది అమ్మడు. అలా తనను చూస్తూ ఉండిపోవాల్సిందే అనేంతగా అమ్మడి లుక్స్ ఉన్నాయి. దేవరలో తంగం గా తన అందచందాలతో అదరగొట్టిన జాన్వి కపూర్ ఓ పక్క నటిగా తనని తాను ప్రూవ్ చేసుకుంటూనే మరోపక్క గ్లామర్ పరంగా తన స్ట్రెంగ్త్ చూపిస్తుంది. జాన్వి చేసే ఫోటో షూట్స్ కి సెపరేట్ ఫ్యాన్స్ ఉన్నారు. ఆమె గ్లామర్ షోకి పిచ్చెక్కిపోతున్న ఫాలోవర్స్ చాలామంది ఉన్నారు. తెలుగులో తంగం అదే మన జాన్వి ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువ కాగా కచ్చితంగా రాబోతున్న సినిమాలతో అమ్మడు మరింత క్రేజ్ తెచ్చుకుంటుందని చెప్పొచ్చు. ఈమధ్య తెలుగు సినిమాలు పాన్ ఇండియా వైడ్ గా సత్తా చాటుతున్న ఈ టైం లో జాన్వి కపూర్ కూడా ఇక్కడే ఎక్కువ ఫోకస్ చేయాలని చూస్తుంది. అటు సినిమాలు ఇటు ఫోటో షూట్స్ రెండు బ్యాలెన్స్ చేస్తూ జాన్వి దుమ్ముదులిపేస్తుంది.

# కేథరిన్ మూడ్ ఛేంజ్ అయినట్టుందే..!





కేథరిన్ థ్రెసా పరిచయం అవసరం లేదు. టాలీవుడ్ లో అగ్ర కథానాయకుల సరసన నటించింది ఈ బ్యూటీ. బన్ని సరసన %-%సరైనోడు%-% చిత్రంలో లేడీ ఎమ్మెల్యేగా చక్కని నటనతో ఆకట్టుకున్న కేథరిన్ థ్రెసా కెరీర్ లో నటించినవి కొన్ని సినిమాలే అయినా తనకంటూ నటిగా ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకుంది. / బెల్లంకొండ సరసన %-%జయ జానకి నాయక%-% చిత్రంలో.. కళ్యాణ్ రామ్ సరసన -%బింబిసార - అనే పునర్జన్మల నేపథ్యంలోని ఫాంటసీ డ్రామాలో నటించింది. %-%మాచర్ల నియోజకవర్గం%-%లో నితిన్ సరసన నటించింది. కానీ వీటిలో బింబిసార మాత్రమే హిట్టు. ఇతర సినిమాలు తనకు కలిసి రాలేదు. చిరు వాల్తేరు వీరయ్యలోను ఈ బ్యూటీ కనిపించింది. కానీ ఇటీవల చాలా కాలంగా తెలుగు చిత్రసీమకు దూరమైంది. ప్రస్తుతం సోషల్ మీడియాల్లో అభిమానులకు చేరువగానే ఉన్న ఈ బ్యూటీ తాజా హాలి ఫోటోషూట్ వైరల్ అవుతోంది. కేథరిన్ కిల్లర్ హాలి లుక్ మతులు చెడగొడుతోంది. అందమైన థై స్లిట్ ఫ్రాకులో కేథరిన్ చెలరేగి ఫోజులిచ్చింది. ఈ ఫోటోషూట్ కి కేథరిన్ ఆసక్తికర క్యాప్షన్ ఇచ్చింది. ఒకటే డ్రెస్ కానీ..మల్టిపుల్ అంటూ ఆసమూడ్స్ క్తికర క్యాప్షన్ ని ఇచ్చింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారింది. ఇటీవల సినిమాల్లేవ్ కాబట్టి కేథరిన్ ఆల్టర్నేట్ ఆదాయ మార్గాలను ఎంపిక చేసుకుంది. సోషల్ మీడియాల్లో నిరంతరం గ్లామరస్ ఫోటోషూట్లు షేర్ చేస్తూ ఫాలోవర్స్ ని పెంచుకుంటున్న కేథరిన్ ఇటీవల పాపులర్ రేస్ కోర్స్ (హార్స్ రైడింగ్) సంస్థతో డీల్ కుదుర్చుకుంది. అందుకు సంబంధించిన వీడియో ఇన్ స్టాలో షేర్ చేసింది కేథరిన్.

# ట్రెడిషనల్ లుక్స్ తోనే భాగ్యశ్రీ హై గ్లామర్ ట్రీట్



తెలుగు సినిమా రంగంలో తన ప్రత్యేకమైన అందంతో యువత హృదయాలను గెలుచుకున్న భాగ్యశ్రీ బోర్సే, తాజాగా మరోసారి తన సోషల్ మీడియాలో ప్రత్యేకమైన లుక్స్ తో ఆకట్టుకుంటోంది. గుండెల్ని తాకే ఎరుపు డ్రెస్ లో భాగ్యశ్రీ చూపిన స్టిల్ ప్యూర్ మ్యాజిక్ అని చెప్పొచ్చు. ఈ ఫోటోల్లో ఆమె చూపులు, చిరునవ్వు నెటిజన్లను మంత్రముగ్ధలను చేశాయి. / భాగ్యశ్రీ కెరీర్ హిందీ చిత్రం యారియాన్ 2 ద్వారా ప్రారంభమైంది. ఆ తర్వాత తెలుగులో హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన మిస్టర్ బచ్చన్ చిత్రంతో పరిచయం అయింది. ఈ చిత్రంలో భాగ్యశ్రీ తన గ్లామర్ ప్రెజెన్స్‌తో యూత్‌ని బాగా ఆకర్షించింది. అయితే ఈ సినిమా ఆశించిన విజయం సాధించకపోయినప్పటికీ ఆమె అందానికి ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ తగ్గలేదు. ప్రస్తుతం భాగ్యశ్రీ విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో రూపొందుతోన్న పాన్-ఇండియా చిత్రం %ఎఱ%12లో కథానాయికగా నటిస్తూ మరింత గుర్తింపును అందుకునే దిశగా అడుగులు వేస్తోంది. అలాగే రామ్ పోతినేని తో కూడా ఒక సినిమా చేసేందుకు సిద్ధమైంది. అమ్మడు ఇండస్ట్రీలో గట్టిగానే ఆఫర్స్ అందుకుంటోంది. ఇక లేటెస్ట్ ఫోటోషూట్‌లో భాగ్యశ్రీ ఎరుపు డ్రెస్ లో సంప్రదాయిక లుక్స్ తో పాటు, లేటెస్ట్ గ్లామర్ హంగులతో ఆకట్టుకుంటోంది. ఆమె బొంగురు జుట్టు, తేలికైన ఆభరణాలు ఆమె లుక్‌కు అదనపు ఆకర్షణను తెచ్చిపెట్టాయి. ప్రస్తుతం ఆమె దుల్కర్ సల్మాన్, రానా దగ్గుబాటి కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న మరో చిత్రంలో కూడా నటించనుంది. భాగ్యశ్రీ తన ఫోటోషూట్‌లతో, నిత్యం సోషల్ మీడియా ద్వారా అభిమానులను మెప్పించడంలో ముందుంది. ఈ లేటెస్ట్ ఫోటోలు ఆమె వింటేజ్ అందానికి ఒక నిదర్శనమని చెప్పుకోవచ్చు. ఆమె కెరీర్‌లో సక్సెస్ ల్యాండ్‌మార్క్ సాధిస్తే, భాగ్యశ్రీని నెక్ట్ జనరేషన్ స్టార్ హీరోయిన్‌గా వెలుగుతుందని చెప్పవచ్చు. ఎందుకంటే ప్రస్తుతం ఇండస్ట్రీలో హీరోయిన్స్ కొరత ఉంది. సీనియర్ బ్యూటీలు ఫామ్ లో లేరు. సక్సెస్ ట్రాక్ లో ఉన్న బ్యూటీలు బిజీగా ఉన్నారు. కాబట్టి ఓ వర్గం హీరోలకు హీరోయిన్స్ కావాల్సి ఉంది. ఈ తరుణంలో భాగ్య శ్రీకి మంచి అవకాశాలు వచ్చే ఛాన్స్ ఉంది. ఇక తన ఫోటోల ద్వారా భాగ్యశ్రీ అందం, అభినయం రెండింటినీ బలంగా చాటుతోంది. మరి ఆమె తర్వాతి చిత్రాలు మరింత గుర్తింపు తీసుకువస్తాయో లేదో చూడాలి!





# చీరకట్టులో కవ్విస్తున్న రుక్మిణి అందం





కన్నడ భామ రుక్మిణి వసంత్ 'సప్తసాగరాలు దాటి' మూవీ సిరీస్ తో మంచి గుర్తింపు అందుకుంది. అందులో సెటిల్డ్ పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకుంది. ఈ సినిమా తర్వాత కన్నడ నాట రుక్మిణి స్టార్ట్ హీరోయిన్ గా మారిపోయింది. ఇక తెలుగు, తమిళ్ భాషలలో కూడా తెరంగేట్రం చేసింది. తెలుగులోకి ఇప్పటికే 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' సినిమాతో రుక్మిణి హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ పెద్దగా ఆకట్టుకోలేదు. / కన్నడంలో 'బగీరా' మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ మూవీ డిజాస్టర్ అయ్యింది. శివరాజ్ కుమార్ తో 'భారతి రంగల్' మూవీ రీసెంట్ గా రిలీజ్ అయ్యి పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. ఇక తమిళంలో విజయ్ సేతుపతి కి జోడీగా 'ఏస్' అనే సినిమా చేస్తోంది. అలాగే శివ కార్తికేయన్ ఏ ఆర్ మురుగదాస్ కాంబినేషన్ లో తెరకెక్కుతోన్న చిత్రంలో కూడా రుక్మిణి వసంత్ హీరోయిన్ గా చేస్తోంది. తెలుగులో కొన్ని సినిమాలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నాయని తెలుస్తోంది. ఇలా మెల్లగా ఒక్కో మెట్టు ఎక్కుతూ తన టాలెంట్ తో రుక్మిణి వసంత్ అందరికి చేరువ అవుతోంది. మరీ ఎక్కువగా గ్లామర్ అవుట్ ఫిట్ లతో కనిపించకపోయిన చక్కనైన చీరకట్టులో కూడా రుక్మిణి వసంత్ సమ్మోహనం చేస్తోంది. అందుకే ఆమెకి కుర్రాళ్ళు ఫ్యాన్స్ గా మారిపోతున్నారు. ఈ బ్యూటీని తెలుగులో మంచి సక్సెస్ ఫుల్ మూవీలో చూడాలని ఆమె ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఇదిలా ఉంటే రుక్మిణి వసంత్ ఇన్ స్టాగ్రామ్ లో యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా తన అప్డేట్స్ ని షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఆమె చేసిన బగీరా మూవీ ఓటీటీలోకి వచ్చింది. ఇందులో ఆమె లుక్స్ కి సంబందించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చీరకట్టులో చాలా చక్కగా రుక్మిణి ఉందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. మెస్మరైజ్ చేసే అందంతో, మాయ చేసే నవ్వుతో ఇట్టే ఆకట్టుకుంటుంది. ఈ ఫోటోలు ప్రస్తుతం ట్రెండ్ అవుతున్నాయి. పాన్ ఇండియా రేంజ్ లో ఒక్క సక్సెస్ పడితే ఆమె రేంజ్ అమాంతం పెరిగిపోతుందని ఫ్యాన్స్ ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com